# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం అనుబంధం
7.9.2025





## మహిళా వికాసానికి వరం

# ఉచిత బస్ ప్రయాణ పథకం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
7.9.2025
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

**దేశంలోని 40% మంత్రులపై క్రిమి నల్ కేసులు ఉన్నట్టు అసోసి యేషన్ ఫర్ డెమొక్రసీ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి. దీనిపై మీరేమం టారు.**

**– వోలేటి చంద్రబాబు, మదనపల్లె**

అవును బాబు గారూ మీరు విన్నది వాస్తవమే. దేశంలో దాదాపు 47 శాతం మంది మంత్రులు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని అసో సియేషన్ ఫర్ డెమొక్రసీ రిఫార్మ్స్ (ఏడీఆర్) తన తాజా నివేదికలో పేర్కొంది. అందులో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నా యని చెప్పింది. ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే తీవ్రమైన నేరారోపణలపై ప్రధా ని, ముఖ్యమంత్రులు, మంత్రులు వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధించినా ఒక నెల లోపు వారి పదవిని కోల్పోయేలా కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వా త నివేదిక రావడం గమనార్హం. 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుంచి 643 మంది మంత్రుల అఫిడవిట్లను %ూాణ=% పరిశీలించింది. 302 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తేల్చింది. అందులో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటు న్నారని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, 336 మంది బీజేపీకి చెందిన మంత్రుల్లో 136 మంది (40 శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 88 మంది (26 శాతం) మంది తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్లో 45 మంది మంత్రులు (74 శాతం) క్రిమినల్ కేసులు ఎదుర్కొంటు న్నారు. వీరిలో 18 మంది (30 శాతం) మందిపై తీవ్రమైన నేరాలు ఉన్నాయి. 31 మంది డీఎంకే మంత్రుల్లో 27 మంది అంటే దాదాపు 87 శాతం మంది క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు. అయితే 14 మం ది (45 శాతం) మంది తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్కు చెందిన 40 మంది మంత్రుల్లో 13మంది (33శాతం) మందిపై క్రిమినల్ కేసులు ఉన్నా యి. వీరిలో 8మంది (20శాతం) మందిపై ఆరోపణలు ఉన్నాయి. ఆప్ మంత్రుల్లో 16 మందిలో 11 మంది (69 శాతం) క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. ఐదుగురు (31 శాతం) తీవ్ర మైన కేసులు ఎదుర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో 72మంది కేంద్ర మంత్రులలో 29మంది (40 శాతం) తమ అఫిడవిట్లలో క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బిహార్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పుదుచ్చేరి 11 అసెంబ్లీల్లో 60 శాతం కంటే ఎక్కువ మంది మం త్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. హరియాణా, జమ్మూకశ్మీర్, నాగాలాండ్, ఉత్తరాఖండ్ మం త్రులపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవు. మరోవైపు, ఏడీఆర్ నివేదికలో మంత్రుల ఆర్థిక ఆస్తుల విశ్లేషణను కూడా చేసింది. దాని ప్రకా రం, మంత్రుల సగటు ఆస్తులు రూ. 37.21 కోట్లుగా ఉ ండగా, మొత్తం 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లుగా ఉన్నాయి. 0 అసెంబ్లీల్లో, 11 మంది మంత్రులపై బిలియనీర్ మంత్రులు ఉన్నారు. కర్ణాటకలో ఎనిమిది మంది బిలియనీర్ మంత్రులతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఆరుగురు బిలియనీర్ మంత్రులతో ఆంధ్రప్రదేశ్, నలుగురు మంత్రులు మహారాష్ట్రలో ఉన్నా యి. అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హరియాణా, తెలంగాణలలో ఇద్దరు చొప్పున ఉండగా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో ఒక్కొక్కరు బిలియనీర్ మం త్రులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 72 మంది మంత్రులలో ఆరుగురు (ఎనిమిది శాతం) బిలియనీర్లు ఉన్నారని నివేదిక పేర్కొంది. పార్టీల వారీగా, బీజేపీకి అత్యధికంగా 14 మంది బిలియనీర్ మంత్రులు ఉన్నారని తెలిపింది. కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. 61 మంది మంత్రులలో 11 మంది (18 శాతం) బిలియనీర్లు కాగా, టీడీపీకి 23 మందిలో (26 శాతం) 6 బిలియనీర్ మంత్రులు ఉన్నా రు. ఆమ్‌ఆద్మీ, జనసేన, జేడీఎస్, ఎన్సీ పీ, శివసేన పార్టీ ల్లో ఒబిలియనీర్ మంత్రులు ఉన్నా రు. దేశంలో అత్యంత ధనవంతుడైన మంత్రి టీడీపీకి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని నిలవగా, ఆయన లోక్సభలో ఆంధ్రప్రదేశ్లోని గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆస్తులతో తర్వాతి స్థానంలో ఉన్నారు. మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారు. టాప్ 10లోని ఇతర ధనవంతులైన మంత్రులలో ఆంధ్రప్రదేశ్కు చెందిన నారాయణ పొంగూరు, నారా లోకేష్, తెలంగాణకు చెందిన గడ్డం వివేకానంద్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కర్ణాటకకు చెందిన సురేశ్, మహారాష్ట్రకు చెందిన మంగళ్ ప్రభాత్ లోధా, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు.

**ఒకప్పుడు 'గార్డెన్ సిటీ'గా ప్రసిద్ధి చెందిన బెంగళూరు ఇప్పుడు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది! విషపూరితమైన గాలి.. మహా నగర నివాసితుల జీవిత కాలాన్ని తగ్గించేస్తోంది అన్నది నిజం. మీరేమంఅరు సార్**

**– చిత్తరంజన్ రాస్, హైదరాబాద్**

అవును చిత్తరంజన్ గారూ... యూనివర్సిటీ ఆఫ్ చికాగో ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఈక్యూఎల్ఐ) కొత్త నివేదిక ప్రకారం.. బెంగళూరులో వాయు కాలుష్యం కారణంగా ప్రతి ఒక్కరి ఆయుర్దాయం రెండు సంవత్సరాల కంటే ఎక్కువగా తగ్గుతోంది. 1990ల చివరలో ఇది కేవలం ఎనిమిది నెలలు మాత్రమే ఉండగా, ఇప్పుడు భారీగా పెరిగింది. 25 సంవత్సరాల్లో కర్ణాటకలోని అన్ని జిల్లాల్లో, ముఖ్యంగా బెంగళూరులో పీఎం 2.5 కణాల స్థాయిలు రెట్టింపయ్యాయి. ఉత్తర భారతదేశంలో కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కర్ణాటకలో కాలుష్యం తక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. అయినప్పటికీ, కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యల భారం స్థిరంగా పెరుగుతోంది. పీఎం 2.5 కణాలు చాలా చిన్నవిగా (2.5 మైక్రాన్లు) ఉంటాయి. అవి ఊపిరితిత్తులు, రక్తంలోకి సులభంగా ప్రవేశించి అనేక రకాల వ్యాధులకు దారితీస్తాయని ఏక్యూఎల్ఐ నివేదిక తెలిపింది. కొన్ని సంవత్సరాల్లో బెంగళూరు వాసులకు పరిస్థితి మరింత దారుణంగా మారిందని నివేదిక పేర్కొంది. ఉదాహరణకు.. బెంగళూరులో గాలి నాణ్యత ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన ప్రమాణాల (క్యూబిక్ మీటరుకు 5 మైక్రోగ్రాములు) ప్రకారం ఉండి ఉంటే.. నివాసితులు 2016లో 2.9 సంవత్సరాలు, 2018లో 2.6 సంవత్సరాలు, 2019, 2021లో 2.5 సంవత్సరాలు ఎక్కువగా జీవించేవారని నివేదిక అంచనా వేసింది. కానీ 2007 నుంచి 'కోల్పోయిన జీవిత కాలం' అనేది రెండు సంవత్సరాలకు ఎప్పుడూ తగ్గలేదు. ఐటీ రంగం అభివృద్ధి చెందక ముందు 1998లో బెంగళూరులో పీఎం 2.5 కణాల స్థాయి క్యూబిక్ మీటరుకు 13.1 మైక్రోగ్రాములుగా ఉండేది. 2023 నాటికి ఇది 26.21 మైక్రోగ్రాములకు పెరిగింది. ఇదే ధోరణి ఇతర జిల్లాల్లోనూ కనిపించింది. కలబురగిలో 26.31, బీదర్లో 25.01, బెలగాంలో 23.72గా ఈ స్థాయిలు నమోదయ్యాయి.

# లక్షలాది మందికి దృష్టిని ప్రసాదించిన శివారెడ్డి

## లెజెండ్



రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డులకు ఎక్కిన అసమాన కంటి శస్త్ర చికిత్స నిపుణుడు శివారెడ్డి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, భారత రాష్ట్రపతి లి గౌరవ నేత్ర చికిత్సకులుగా పని చేసిన డాక్టర్ పెరుగు శివారెడ్డి (సెప్టెంబర్ 12, 1920 – సెప్టెంబర్ 6, 2005) ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు. పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రి పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి – దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది). ఆయన 1946లో మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టా పొంది 1952లో నేత్ర వైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాను స్వీకరించారు.

ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949–53) ఆంధ్ర మెడికల్ కాలేజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖ పట్టణంలో ఆఫ్తాల్మోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953–56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 – 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1961–75 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978–81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975–78) వ్యవహరించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితు లయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్–యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండె పోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు. అమెరికా అకాడమీ ఆఫ్ ఆప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడాలని కోరి ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు. డాక్టర్ శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుగాబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుగాబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాలజీ ఉపాధ్యక్షులుగాబీ స్థాపక సభ్యులుగాబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మాలజీ గౌరవ సభ్యులుగాబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్సన్ ఆఫ్ బ్లయిండ్నెస్ గౌరవ సభ్యులుగాబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ఫ్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ మొదలగు పదవులను నిర్వహించారు.

మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు.

దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడే వారున్నారని, ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా కం టి క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. 500 క్యాంపులు, దాదాపు మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. మొబైల్ సర్వీస్ కూడా ఆర్గనైజ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత కూడా రెండు శతాబ్దాల పాటు క్యాంపులు నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోకూడా క్యాంపులు నిర్వహించి, తద్వారా చికిత్సతో పాటు మందులు కూడా యిచ్చేవారు. ఫుడ్ కూడా పెట్టేవారు. అద్దాలు కూడా యిచ్చేవారు. స్వంత డబ్బు కూడా వ్యయ పరిచేవారు. దేశంలో అత్యున్నత హోదాలలో ఉన్న చాలామందికి చికిత్స చేసి, "విజన్" కల్పించారు. రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డుల కెక్కారు. భారత ప్రభుత్వం నుండి 1971లో పద్మశ్రీ, 1977లో పద్మభూషణ్ పురస్కారాలను పొందారు. ఈయన విశాఖపట్నం, వరంగల్, కర్నూలులలో ప్రాంతీయ నేత్ర వైద్యశాలల యేర్పాటుకు చాల కృషి చేశారు. 1990లో కర్నూలులో స్థాపించబడిన ప్రభుత్వ నేత్ర వైద్యశాల ఆయన పేరున స్థాపింప బడింది. ప్రఖ్యాత తెలుగు హీరో మెగాస్టార్ చిరంజీవి తన పేరున స్థాపించిన చిరంజీవి నేత్ర వైద్యశాల కొరకు శివారెడ్డి గారి సలహాలను కోరి, ఆయన సూచనలను పాటించారు. కంటి చికిత్సలతో పాటు సోషల్ యాక్టివిటీస్ కూడా అనేకం చేశారు. గ్రంథ రచనలు చేశారు. దేశ, విదేశీ ప్రత్రికల్లో సైంటిఫిక్ ఆర్టికల్స్ అనేకం రాసారు. 1985 నుంచి భారతీయ విద్యాభవన్ కు ఛైర్మన్ గా యున్నారు. సిబిఐటి బోర్డులో ఉన్నత పదవులను అలంక రించారు. అళాసాగర్ సాంస్కృతిక సంస్థకు అధ్యక్షులుగా కొంతకాలం ఉన్నారు. ఈ విధంగా పలు సోషల్ ఏక్టివిటీస్‌లో ఉండేవారు. దేశంలోనే పేరెన్నిక గన్న సరోజినీ దేవి కంటి హాస్పటల్ కీర్తి ప్రతిష్ఠలను ఈయన సారథ్య నైపుణ్యం, మార్గదర్శకత్వాలే ప్రధాన కారణాలు. కార్నియల్ గ్రాఫ్టింగ్ రంగంలో ప్రత్యేకంగా ఘనకీర్తి నార్జించటనికి గల కారణం కూడా ఈయన ప్రతిభే. అంతర్జాతీయ మెడిసన్ జర్నల్స్ లో దాదాపు 30 పరిశోధనా పత్రాలను వెలువ రించారు. 1973 లో జర్మనీ దేశంలోని మ్యూనిచ్ లో జరిగిన ఇంటర్నేసహ్నల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఆఫ్తాల్మోలజీలో ఈయన కనుగొన్న చాలా అరుదైన క్రిమికి (అకసేరుక జీవి) సంబంధించిన సమాచారం అందించారు. తర్వాతి కాలంలో దానికి ఈయన పేరు మీదనే %+శితీసఋు =వుుఎ% అని నామకరణం చేశారు.

డాక్టర్ శివారెడ్డికి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవాలు, అవార్డులు అందాయి. 1970 లో పద్మశ్రీబీ 1977 లో పద్మభూషణ్‌బీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే డి.ఎస్.సి. (1980) బీ 1981 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి గెస్ట్ ఆఫ్ హానర్‌బీ 1981 లో డాక్టర్ బి.సి.రాయ్ నేషనల్ అవార్డుబీ లక్ష కాటరేక్ట్ ఆపరేషన్లు పూర్తిచేసిన సందర్భంగా దేశ ప్రధానిచే మెమెంటో బహూకరణబీ 1985 లో ఆసియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి జీన్ రిజాల్ మెడల్ (ఆసియా – పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్ మొకజీ వారిచే) ఆడెన్ వాలా ఓరేషన్ గోల్డ్ మెడల్ మొదలగునవి. ఈయన 2005 ఆగస్టులో పార్కిన్సన్స్ వ్యాధికి గురై, సెప్టెంబరు 6న గుండెపోటుతో మరణించారు. 85 ఏళ్లు జీవించి, స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టర్ శివారెడ్డి తెలుగు వారికి గర్వకారకులు, చిరస్మరణీయులు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

7.9.2025



## ముఖచిత్ర కథనం

మళయాల రాష్ట్రంలో ప్రత్యేక పండుగగా జరుపుకునే ఓనం పండుగ గురించి ప్రత్యేక కథనం ఆదివారం అనుబంధంలో ప్రచురించిన మీకు ధన్యవాదాలు, అనేక అంశాలను, మాకు తెలియని వాటిని విపులంగా, వివరంగా వివరిస్తూ రచించిన రచయితకు కృతజ్ఞతలు. యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**– లింగమనేని రాజేష్, అనపర్తి**

**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**

**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**



## నిస్వార్థజీవి



అమితమైన ప్రేమతో,
అంతులేని అనురాగంతో,
అలుపెరుగని ఓర్పుతో,
విద్యార్థులనే కుటుంబంగా భావిస్తూ
వారి మస్తిష్కపుటుద్యానవనంలో
విజ్ఞాన మొలకలను నాటుతూ
అవి వృద్ధిపొంది పుష్పిస్తే
ఆ సుమసౌరభోర్మిళాలలో తేలియాడుతూ,
స్వకీయపరిశ్రమను మరచిపోయి
ఆనందభావతరంగాలలో ఓలలాడుతూ,
పరమపూజ్యుడై, అధిష్ఠానదేవతయై,
విద్యార్థుల సంతోషాన్నే
తనసంతోషంగా భావిస్తూ,
నిస్వార్థమనసుతో కసిరే నేస్తమై,
కొవ్వొత్తిలా కరిగిపోతూ
విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతూ,
ఆ వెలుగులో తనను తాను చూసుకొని
మురిసిపోయే ఓ మహామనీషీ!
గురువర్యా!
మీకివే మా నమోవాకములు.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

## గురుదేవో భవ

పుస్తకాలు చదవడమే కాదూ
జీవించడం ఎలాగో నేర్పేది గురువు
పలక పై ఓనమాలు దిద్దించి
అక్షరాలను ఆనంతంగా ఒదిగించి
మస్తిష్కంలో జ్ఞానబీజాలు
మొలకెత్తించి
మూర త్వాన్ని వదిలించి
బుద్ధిని ప్రసాదించి
వెలుగులును పంచే కిరణాలు
అహర్నిశలు ఆత్మవిశ్వాసంతో
జ్ఞానాన్ని సృష్టించి
అజ్ఞానాన్ని తొలగించి
తల్లిగర్భపు తరగతి గదిలో
రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతూ..
తేజస్సు నింపే కాగడాలు



వృత్తిసంబధిత పాఠాలతో
ఆధునిక బోధనలను అందిస్తూ
అత్యున్నత నైతిక విలువలను
హక్కులను బాధ్యతలను
వ్యక్తిత్వపు మూలాలను
సక్రమంగా బోధించే
జ్ఞానజ్యోతులు
నవ సమాజంలో ఉత్తవ-
ంమైన
జీవన మార్గాన్ని చూపి
సముపార్జనకు గల
తెలివితేటలను
బతుకునకు భవిష్యత్తును
చూపే
గ్రంథాలయ భాండాగారపు
అవిశ్రాంత రథసారధి
గురువు

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074846063**

# “గురువు” మహిమ తెలుసుకోవటం సాధ్యమా?

భారతదేశంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఒక ప్రత్యేకమైన సంప్రదాయం. ఇది మన దేశం యొక్క రెండవ రాష్ట్రపతి, మహానుభావుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదిన సందర్భంగా జరుపుకుంటాం. 1888లో జన్మించిన రాధాకృష్ణన్ గారు ఒక మహా తత్వవేత్త, విద్యావేత్త , రాజకీయ నాయకుడు. 1962లో, తన జన్మదినాన్ని వ్యక్తిగతంగా జరుపుకోవడం కంటే ఉపాధ్యాయులను సన్మానించడానికి ఉపయోగించాలని ఆయన కోరికపై భారత ప్రభుత్వం ఈ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. ఆయన మాటల్లో, “ఉపాధ్యాయులు దేశంలోని ఉత్తమ మనసులు కావాలి”. ఈ రోజు మనం ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటాం, వారి త్యాగాలను, సమాజంలో వారి పాత్రను విశ్లేషిస్తాం.



ఉపాధ్యాయులు సమాజం యొక్క మూలస్తంభాలు. వారు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా, విద్యార్థుల మనసులను మలచి, సమాజాన్ని రూపొందిస్తారు. భారతీయ సంస్కృతిలో గురువులకు దైవ తుల్యమైన స్థానం ఉంది. పురాతన కాలంలో గురుకుల వ్యవస్థలో గురువులు శిష్యులకు జ్ఞానం, నైతిక విలువలు, జీవిత నైపుణ్యాలు నేర్పేవారు. ఆధునిక కాలంలో కూడా ఉపాధ్యాయుల పాత్ర మారలేదు. వారు విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను పెంచుతారు. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిని సమస్యలు పరిష్కరించడం, నాయకత్వం, సామాజిక బాధ్యతలు నేర్చుకోవడంలో మార్గదర్శకుడిగా ఉంటాడు. డా. రాధాకృష్ణన్ గారి మాటల్లో, “నిజమైన ఉపాధ్యాయులు మనల్ని స్వతంత్రంగా ఆలోచించేలా సహాయపడేవారుగా ఉంటారు”. ఇది ఉపాధ్యాయుల గొప్పతనాన్ని సూచిస్తుంది. వారు కేవలం సమాచారం ఇవ్వడమే కాకుండా, ఆలోచనలు రేకెత్తించుతారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్రను విశ్లేషిస్తే, వారు దేశ నిర్మాణంలో కీలకమైనవారు. భారతదేశంలో విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆధునిక జ్ఞానాన్ని అందిస్తారు. వారు విద్యార్థులలో నైతిక విలువలు, సమానత్వం, పర్యావరణ స్పృహను పెంచుతారు. ఉదాహరణకు, భారతీయ సమాజంలో బాల్య వివాహాలు, సామాజిక అసమానతలు వంటి సమస్యలను పరిష్కరించడంలో ఉపాధ్యాయులు ముందుంటారు. ఒక వ్యాసంలో చెప్పినట్లు, ఉపాధ్యాయులు సమాజానికి ‘ఆర్కిటెక్టులు’ వారు యువ మనసులను మలచి, సమాజ పురోగతిని సాధిస్తారు. మలాలా యూసఫ్‌జాయ్ మాటల్లో, “ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక బాలుడు మరియు ఒక ఉపాధ్యాయుడు ప్రపంచాన్ని మార్చగలరు”. ఇది ఉపాధ్యాయుల శక్తిని తెలియజేస్తుంది.

అయితే, ఆధునిక సమాజంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా మనం విస్మరించకూడదు. ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు.అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వనరుల కొరత, అధిక విద్యార్థుల సంఖ్య, టీచర్ల కొరత వంటివి ఉన్నాయి. ఇటువంటి సవాళ్ల మధ్య కూడా ఉపాధ్యాయులు తమ వృత్తిని నిర్వహిస్తున్నారు. ఫిన్‌లాండ్ దేశంలో ఉపాధ్యాయులను అత్యంత గౌరవంగా చూస్తారు, మంచి వేతనాలు, వృత్తి అభివృద్ధి అవకాశాలు ఇస్తారు. ఇది మన దేశంలో కూడా అమలు చేయాలి. హెన్రీ బ్రూక్స్ ఆడమ్స్ మాటల్లో, “ఒక ఉపాధ్యాయుడు శాశ్వతంగా ప్రభావితం చేస్తాడు. అతని ప్రభావం ఎక్కడ ముగుస్తుందో చెప్పలేడు.” ఈ మాటలు ఉపాధ్యాయుల ప్రభావం ఎంత లోతైనదో తెలుపుతుంది.

భారతీయ సందర్భంలో, ఉపాధ్యాయులు సాంస్కృతిక రాయబారులుగా పనిచేస్తారు. వారు విద్యార్థులకు వివిధ సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు పరిచయం చేస్తారు. ఉదాహరణకు, డా. ఏపీజే అబ్దుల్ కలాం గారి ఉపాధ్యాయుడు వారి జీవితాన్ని మలిచారు. అలాగే, రంజిత్‌సింహ్ డిసాలే వంటి ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా విప్లవం తెచ్చారు. జాన్ వుడెన్ మాటల్లో, “బోధనా వృత్తి సమాజానికి మిగతా ఏ వృత్తి కంటే ఎక్కువ దోహదపడుతుంది”. ఇది ఉపాధ్యాయులు అన్ని వృత్తులకు మూలం అని చెబుతుంది.

ఆధునిక టెక్నాలజీ యుగంలో, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి సాంకేతికతలు వచ్చినా, ఉపాధ్యాయుల స్థానం అంతరించదు. వారు మానవీయ విలువలు, భావోద్వేగాలు నేర్పుతారు. డా. రాధాకృష్ణన్ మాటల్లో,”విద్య యొక్క అంతిమ ఫలితం స్వేచ్ఛావంతమైన, సృజనాత్మక మనిషి కావాలి, అతడు చరిత్రకు, ప్రకృతి విపత్తులకు వ్యతిరేకంగా పోరాడగలడు” ఇది విద్య యొక్క లక్ష్యాన్ని వివరిస్తుంది.

చివరిగా, ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక రోజు జరుపుకోవడమే కాకుండా, ఉపాధ్యాయులను ఏడాది పొడవునా గౌరవించాలి. వారికి మంచి వేతనాలు, గౌరవం, అవకాశాలు ఇవ్వాలి. విలియం ఆర్థర్ వార్డ్ మాటల్లో, “సాధారణ ఉపాధ్యాయుడు చెబుతాడు. మంచి ఉపాధ్యాయుడు వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు చూపిస్తాడు. మహానుభావుడు అయిన ఉపాధ్యాయుడు ప్రేరేపిస్తాడు”. మనమంతా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పి, వారి గొప్పతనాన్ని గుర్తుచేసుకుందాం. ఇది మన సమాజాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

**–డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

సూర్య
www.suryaa.com
7.9.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

# ఒక చిన్న సాయం



ధర్మాపురం అనే గ్రామంలో ఒక పేద రైతు రంగడు ఉండేవాడు. రంగడికి ఒక్కడే కొడుకు, వాని పేరు రాజా. పది సంవత్సరాల వయసు. ఇదిలా ఉండగా ఈ ఏడు వర్షాలు సరిగా పడక కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రంగడు ఇంట్లో ఉన్న బావి ఎండిపోయింది. తాగునీటికి అదే ఆధారం.

రంగడు ఉండే వీధిలో మరొక బావి వుంది. ఆ బావి గజపతి అనే ఒక భూస్వామిది. రంగడు వెళ్లి అతనిని నీళ్లు అడిగాడు. కానీ ఆతడు నిరాకరించాడు. ఇప్పుడు తాగునీరు కావాలంటే ఊరి బయట ఉండే ఏటికి వెళ్లాలి. అక్కడికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాలి అంటే చాలా సమయం వృథా అవుతుంది. శ్రమ కూడా. ఇదే విషయం కుటుంబ సభ్యులు చర్చించుకుని బాధపడ్డారు.

మరుసటి రోజు రాజా బడికి నడిచి వెళ్తున్నాడు. అప్పుడే గజపతి కొడుకు కూడా సైకిల్ పైన బడికి వెళ్తున్నాడు. ఆ దారిలో ఒక గుంత ఉంది.దాన్ని గమనించక అలాగే ముందుకు వెళ్లాడు. సైకిల్ చక్రం గుంతలో పడి బ్యాలెన్స్ తప్పిపోయాడు.రోడ్డు పై ఉన్న ఒక పెద్ద రాయి మీద పడిపోయాడు. తల బండరాయికి కొట్టుకుని కాస్త రక్తం వచ్చింది. కాలు విరిగింది. చుట్టూ అందరూ చూస్తున్నారే కానీ ఎవరూ వాడికి సహాయం చేద్దామని అనుకోలేదు. కాస్త దూరంగా ఉన్న రాజా చూడగానే పరిగెత్తి వెళ్లి వాడిని పైకి లేపి, సైకిల్ ని ఒకపక్కగా నిలిపి, పక్కనే ఉన్న పంపు దగ్గరికి తీసుకెళ్లి వాడి ముఖాన్ని కడిగి, రక్తం తుడిచాడు. నడవలేకపోతున్న వాడి చెయ్యి తన భుజం మీద వేసుకొని, నెమ్మదిగా నడిపించుకుంటూ వెళ్లి, ఇంటి దగ్గర దింపాడు. అంతేకాదు మళ్లీ తిరిగి వచ్చి, దారిలో ఉన్న సైకిల్ ని తీసుకుని వాళ్ళింట్లో అప్పజెప్పాడు.

రాజా చేసిన సహాయానికి గజపతి చాలా సంతోషించాడు. ఎవరు బాబు నువ్వు? అని అడిగాడు. రాజా "నేను రంగడు కొడుకుని" అని చెప్పాడు. ఆరోజు రాత్రి నిద్ర పట్టలేదు గజపతికి. గతంలో తాను మాట్లాడిన స్వార్థపు మాటలు గుర్తొచ్చి సిగ్గుపడ్డాడు.

మరుసటి రోజు రంగడి ఇంటి దగ్గరికి వచ్చాడు గజపతి. "రంగా! నీకు నేను నీళ్లు ఇవ్వను అన్నందుకు నన్ను క్షమించు. నా స్వార్థాన్ని చూసి నేను సిగ్గు పడుతున్నాను. నీ కొడుకు మంచితనం నా కళ్ళు తెరిపించింది. ఇక నుంచి నువ్వు ఎప్పుడు కావాలంటే అప్పుడు నా బావిలో నీళ్లు తీసుకోవచ్చు" అని చెప్పాడు.

రంగడి కుటుంబం అంతా చాలా సంతోషించారు. తోటి వారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం వెల కట్టలేనిది అని గజపతి తెలుసుకున్నాడు.

–పల్లా వెంకట రామారావు, 9949043019







సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
7.9.2025

# ఆలోచించండి - ఆపండి

**సెప్టెంబర్ 10 – ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం**

జీవితం అనేది ఒక యాత్ర. ఆ యాత్రలో కష్టాలు సహజం, సమస్యలు తప్పనిసరి, కానీ వాటిని ఎదుర్కొనే ధైర్యం మనిషి అసలైన శక్తి. ఒక క్షణం నిరాశలో తీసుకునే ఆఖరి నిర్ణయం – "ఆత్మహత్య" – మనకు మాత్రమే కాదు, మన కుటుంబానికి, మన సమాజానికి కూడా ఒక పెద్ద నష్టం.

ఎందుకు మనిషి ఇలా ఆలోచిస్తాడు

– ఒత్తిడి %డ% నిరాశ: చదువు, ఉద్యోగం, వ్యాపారం లేదా సంబంధాల్లో విఫలమవడం.

– భావోద్వేగ దెబ్బలు: ప్రేమలో విఫలం, కుటుంబ కలహాలు, స్నేహితుల ద్రోహం.

– ఆర్థిక / ఆరోగ్య సమస్యలు: అప్పులు, ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం.

– మత్తు పదార్థాల వాడకం: మద్యం, గంజాయి, డ్రగ్స్ మనసు మీద నియంత్రణ కోల్పోయేలా చేస్తాయి.

– సహాయం కోరడంలో వెనుకంజ: "నా సమస్యను ఎవరు అర్థం చేసుకుంటారు?" అన్న భావన.

ఇలా ఒక్కో కారణం ఒక చీకటి ఆలోచనను నెట్టేస్తుంది. కానీ నిజం ఏమిటంటే – సమస్యలు తాత్కాలికం. ప్రాణం శాశ్వతం.

హింస, ఆత్మహత్య – సమాజానికి ముప్పు

ఇటీవల సమాజంలో హత్యలు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.

– భర్తా–భార్యల మధ్య తగాదాలు

– వివాహేతర సంబంధాలు

– ఆర్థిక ఇబ్బందులు

**మత్తు ప్రభావం**

వీటివల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. చిన్నారులు అనాథలుగా మిగిలిపోతున్నారు. ఒకరి కోపం, ఒకరి నిరాశ %–% అనేక నిరపరాధుల జీవితాలను ఛిద్రం చేస్తోంది.



**యువతజాగ్రత్త!**

జీవితాన్ని వెలిగించాల్సిన వయసులో చాలా మంది యువత దారి తప్పుతున్నారు.

– ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్

– మద్యం, గంజాయి, డ్రగ్స్

– త్వరగా డబ్బు సంపాదించాలనే మోజు

– "స్నేహితుల ఒత్తిడి"

ఇవి వారిని నేరాలు, దోపిడీలు, హింస, జైలు మార్గంలో నెడుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు%ౌ% సమాజ భద్రతకు పెద్ద సవాలు.

**పరిష్కారం– మన చేతుల్లోనే**

మత్తుకు దూరంగా ఉండండి – అది కష్టాలను మరింత పెంచుతుంది.

కుటుంబంతో మాట్లాడండి – మనసులోని బాధలను పంచుకోండి.

స్నేహితులు కాదు, నిపుణులు %–% కౌన్సెలర్, సైకాలజిస్టు సహాయం తీసుకోండి.

తల్లిదండ్రులు / పెద్దలు – పిల్లలపై కన్నేసి ఉండాలి, వారి భావాలను అర్థం చేసుకోవాలి

పోలీసులు /సమాజం– చైతన్య కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు చేయాలి.

మానసిక బలం పెంపొందించుకోండి %–% యోగా, ధ్యానం, మంచి పుస్తకాలు, సానుకూల ఆలోచనలతో మనసును తీర్చిదిద్దుకోండి.

**గుర్తుంచుకోండి**

ప్రతి సమస్యకు పరిష్కారం ఉంది.మన సమస్యల గురించి మాట్లాడటం బలహీనత కాదు, ధైర్యం. ఆత్మహత్య సమస్యను పరిష్కరించదు%ౌ% కొత్త సమస్యలను సృష్టిస్తుంది.

ప్రాణం – ఒక గొప్ప వరం. ఆగి ఆలోచించండి జీవితాన్ని ఆపకండి. ఆత్మహత్యను ఆపండి.

"ఆత్మహత్యలు చేసుకునే వారి శాతం ప్రపంచవ్యాప్తంగా (Global)

ప్రతి 100 మందిలో 1 మంది మరణం ఆత్మహత్య కారణంగా జరుగుతుంది.

2021 సంవత్సరానికి WHO అంచనాల ప్రకారం, సగటుగా ప్రపంచవ్యాప్తంగా మొత్తం సుమారుగా 1.1% మంది మరణాలు ఆత్మహత్య కారణంగా ఉన్నాయి.

కనీసంగా, సగటున ప్రతిరోజూ ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం అని భావించవచ్చు



**. డా హిప్నో పద్మ కమలాకర్**
**సైకాలజిస్ట్ %డ% హిప్నో థెరపిస్ట్**
**హైదరాబాద్ - 93900 44031**

# 12 నుంచి ఇంటర్నేషనల్ బ్రాడ్కాస్టింగ్ కన్వెన్షన్

ద

ఇంటర్నేషనల్ బ్రాడ్కాస్టింగ్ కన్వెన్షన్అ నేది ప్రపంచ మీడియా మరియు వినోద పరిశ్రమ కోసం వార్షిక వాణిజ్య ప్రదర్శన మరియు సమావేశం, ఇది సెప్టెంబర్ 12%–%15, 2025 వరకు నెదర్లాండ్స్ రాజధాని, ఆమ్స్టర్డామ్ ని ఆర్ఏలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి 170 కి పైగా దేశాల నుండి పదివేల మంది మీడియా, వినోదం మరియు సాంకేతిక నిపుణులు హాజరవుతారు. 1,350 కి పైగా ప్రదర్శనకారులు కంపెనీలు 14 ప్రత్యేక హాళ్లలో తాజా ఉత్పత్తులు మరియు సేవలను ప్రదర్శిస్తారు. ఐబిసి ఉద్భవిస్తున్న సాంకేతికతలను ప్రదర్శిస్తుంది, ఆవిష్కరణలను ప్రేరేపిస్తుంది మరియు పరిశ్రమ పురోగతిని నడిపించే కార్యాచరణ అంతర్దృష్టులను అందిస్తుంది.

ఉద్దేశ్యం: ఐబిసి అనేది మీడియా పరిశ్రమలో సరికొత్త ధోరణులను అన్వేషించడానికి, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి మరియు నెట్వర్కింగ్ చేయడానికి ఒక వేదిక.

ఐబిసి ప్రపంచవ్యాప్త మీడియా, వినోదం మరియు సాంకేతిక పరిశ్రమల కూడలిలో ఉంది, ఇది సమాచారం, వినూత్నమైన మరియు ఆకర్షణీయ–ంమైన అనుభవాన్ని అందిస్తుంది. పరిశ్రమ ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది.

కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ వేదికలు, వ్యక్తులు మరియు సాంకేతికత అంతటా మీడియా యొక్క నిర్వచన మార్పులను ప్రదర్శిస్తుంది.

ఈవెంట్ ముఖ్యాంశాలు

సమావేశం: 500 మందికి పైగా వక్తలు పాల్గొనే మూడు రోజుల కార్యక్రమంలో కీలకమైన పరిశ్రమ అంశాలు అన్వేషిస్తారు, వీటిలో :



వ్యాపార నమూనాలను మార్చడం. కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అభ్యాసం క్లౌడ్ సాంకేతికతలు

ఓటిటి మరియు స్ట్రీమింగ్ సాంకేతికతలు

వైవిధ్యం, సమానత్వం మరియు చేరిక

కొత్త ఫ్యూచర్ టెక్ హాల్ (హాల్ 14) ఏఐ, 5జి, యాడ్ టెక్ మరియు స్థిరమైన ఆవిష్కరణ వంటి రంగాలలో విప్లవాత్మక పురోగతికి అంకితం చేయబడుతుంది. కంటెంట్ ఎవ్రీవేర్ ప్రాంతం ప్రత్యక్ష–వినియోగదారుల సేవలు మరియు ఓటిటి ప్లాట్ఫారమ్ కోసం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై దృష్టి పెడుతుంది.

భవిష్యత్తును రూపొందించడం ఐబిసి 2025 అనేది మీడియా మరియు వినోదం యొక్క భవిష్యత్తును ఊహించి, వాస్తవంగా మార్చే ప్రపంచ వేదిక. వినియోగదారుల ప్రవర్తనలు మారుతున్నప్పుడు మరియు సాంకేతికత అపూర్వమైన వేగంతో అభివృద్ధి చెందుతున్నప్పుడు, ఐబిసి ఎం అండ్ ఈ యొక్క భవిష్యత్తును రూపొందించే ప్రజలను, ఉత్పత్తులను మరియు ఆలోచనలను ఏకం చేస్తుంది.

ఐబిసి ప్రపంచ మార్కెట్ ను శక్తివంతం చేస్తుంది, సహకారాన్ని పెంచుతుంది, కొత్త అవకాశాలను అన్లాక్ చేస్తుంది. సృజనాత్మకతను పెంచుతుంది మరియు ఎక్కడైనా కంటెంట్ ను అనుమతిస్తుంది. ఇది పూర్తి ఎం అ్డ ఈ పర్యావరణ వ్యవస్థను ఒకచోట చేర్చుతుంది.

సృజనాత్మకతలు, సాంకేతిక నిపుణులు మరియు వ్యాపార నాయకులు పరిశ్రమను పునరుజ్జీవింపజేస్తున్నారు.

పరివర్తన సమయంలో, ఐబిసి క్లిష్టమైన చర్చకు దారితీస్తుంది, ఉద్భవిస్తున్న సాంకేతికతలను ప్రదర్శిస్తుంది, ఆవిష్కరణలను ప్రేరేపిస్తుంది మరియు పరిశ్రమ పురోగతిని నడిపించే కార్యాచరణ అంతర్దృష్టులను అందిస్తుంది. ఐబిసి వేదిక సృజనాత్మక ఆవిష్కరణల నుండి ఊఐ వరకు, ఆచరణాత్మక వ్యూహాల శక్తివంతమైన మిశ్రమాన్ని అందిస్తుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో మీడియా భవిష్యత్తును చర్చిస్తారు భవిష్యత్తు రూపొందించారు.

**డాక్టర్ విజయకుమార్ రెడ్డి వాసిరెడ్డి**
**9848647456**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
7.9.2025



# రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం

భాద్రపద మాసంలో శుక్ల పక్ష పౌర్ణమి రోజు అంటే%౯%. సెప్టెంబర్ 7వ తేదీన కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రంలో రాహుగ్రస్త సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించనుంది.

ఈ చంద్ర గ్రహణం రాత్రి 9:57 గంటలకి మొదలై%౯%. సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 1:27 గంటల వరకు ఉంటుంది. ఇక గ్రహణ వ్యవధి 3.30 నిమిషాలు. అంటే.. సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 11:32 గంటల సమయానికి మద్యకాలం, మోక్షకాలం ప్రారంభమవుతుంది. ఈ సంపూర్ణ చంద్ర గ్రహణం సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 1:26 గంటలకు (విడుపు) ముగుస్తుంది. మొత్తం ఆద్యంత పుణ్యకాలం మూడు గంటల 28 నిమిషాలు.( హైదరాబాదు)



ఇది చంద్రగ్రహణం కనుక రాత్రి ద్వితీ యామం లో ప్రారంభమవుతుంది , కనుక ముందు మూడు జాములు విడిచిపెట్టాలి . మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల లోపల నిత్య భోజన ఆబ్దిక కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలి. శక్తి లేనివాళ్లు వృద్ధులు పిల్లలు వ్యాధిగ్రస్తులు గర్భిణులు గ్రహణ ఆరంభ సమయానికి నాలుగున్నర గంటల ముందు అనగా ఒక యామము అందులో సగము సాయంకాలం4. 45 నిమిషాల ముందే ఆహారం తీసుకోవచ్చు. మంచి ఆరోగ్య శక్తి గల వారు రాత్రి గ్రహణ ముక్తి అనంతరము కూడా తీసుకోకపోవడం మంచిది. శక్తి లేనివారు ఆ సమయంలో ఆహారం తీసుకోవచ్చు గానీ అప్పటికప్పుడు వండుకొని తీస్కొనటం మంచిది. ఎందుకు అంటే గ్రహణానికి ముందు వండిన పదార్థాలు పనికిరావు కనుక, ఊరగాయలు పాలు నెయ్యి మొదలైన పదార్థాలు దర్భ లతో కప్పి ఉంచాలి. ఎందుకంటే దర్భలను ఆ కాంతి కిరణాలను నిరోధించే శక్తి కలవిగా గుర్తించారు ఆచారంలో ఎలా వచ్చిందంటే ఒక దర్భ పుల్లని అందులో, (అంటే ఊరగాయల మీద పాలు మొదలైన వాటి మీద) వేయడం. కానీ అలా వేసినప్పుడే కాంతి కిరణాలను ఎలా నిరోధిస్తాయి. అందుకని దర్భలతో కప్పి ఉంచడం మంచిది. అలాగే ఓవర్ హెడ్ ట్యాంక్ మీద కూడా దర్భ లతో కప్పి ఉంచటం మంచిది. ఎందుకంటే మామూలుగా గ్రహణ సమయంలో నీళ్లన్నీ పారబోసి నీళ్లు పట్టుకోవాలి. ఇంట్లో బోరింగ్ ఉన్నట్లయితే అప్పుడు బోరింగ్ వేసి నీళ్లు పట్టుకోవచ్చు. నుయ్యి ఉంటే దాంట్లో నుంచి తీసుకోవచ్చు. దగ్గర్లో చెరువులు ఉంటే ఇది వరకు చెరువు నుంచి తీసుకొచ్చుకునేవారు. నదిఉంటే అందులోంచి తెచ్చుకునే వాళ్ళు. కానీ ఇప్పుడు ఇంట్లోనే ఉన్న నీళ్లే వాడుకోవాల్సిన పరిస్థితి ఉన్నందున ఓవర్ హెడ్ ట్యాంక్ మీద దర్భలు వేసుకోవడం చాలా మంచిది. ఈ సమయంలో మనకు అంతకుముందు ఉపదేశం ఉన్న మంత్రాలూ శ్లోకాలు చేసుకోవడం మంచిది. లేక అవి ఆశోచం పొందుతాయి. తర్వాత మనం ఉపదేశం పొందిన మంత్రాలు చేసుకున్న ఉపయోగపడవు. గ్రహణం విడిచిపెట్టడం మొదలుపెట్టిన తర్వాత రాత్రి 11 గంటల 30 నిమిషాల తర్వాత దానాలు చేయాలి. ఏం దానాలు చేయాలి సూర్యబింబం, నాగబింబం బంగారంలోను, చంద్రబింబం వెండి లోను చేసి దానికి కొంచెం నువ్వులు, ఆవు నెయ్యి కంచు పాత్ర , బియ్యం, వస్త్రం, దక్షిణ వీటన్నిటిని కలిపి దానం చేయాలి.

**ఎవరు దానం చేయాలి అంటే? :** పూర్వాభాద్ర పునర్వసు విశాఖ నక్షత్రములవారు అలాగే కర్కాటక వృశ్చిక కుంభ మీన రాశుల వారు...ఈ దానాలు చేయాలి మేష, వృషభ కన్య ధనస్సు రాశుల వారికి ఉత్తమ ఫలితాలు కనుక ఇబ్బంది లేదు మిధున సింహ తుల మకర రాశుల వారికి మధ్యమ ఫలితాలు కనుక ఇబ్బంది లేదు. కానీ గ్రహణ సమయంలో అంటే గ్రహణం పట్టిన వెంటనే స్నానం, ఆ తరువాత జపాలు తర్పణాలు, గ్రహణం విడిచిపెట్టడం ప్రారంభించిన వెంటనే దానాలు ఎంత చేసుకుంటే అంత మంచిది. ఎందుకంటే ఆ సమయంలో చేసే దానాలు కోటి గుణితమైన ఫలితాలు ఇస్తాయి కనుక. ఆ సమయంలో ఎవరూ దొరకలేదు అనుకుంటే ఆ సమయంలో ఏ ఏ దానాలు చేయాలి అనుకుంటున్నామో ఆ దానాలు భగవంతునికి సమర్పించి దక్షిణ తో సహా మరునాడు ఇంటి పురోహితుడు లేక దేవాలయ పూజారికి ఇవ్వడము మంచిది ఇక గ్రహణ సమయంలో కూడా మడి వస్త్రాలు ధరించాలి జపము చేసుకొనుటకు

**మడి వస్త్రాలు ఎలా ధరించాలి అంటే?** గ్రహణానికి ముందే ఆ వస్త్రానికి గర్భముడివేసి ఆర వేసి, స్నానం చేశాక ఆ పొడి బట్టలు ధరించి చేయాలి. గ్రహణము ప్రారంభమైన వెంటనే సచేలా స్నానం చేయాలి.అలాగే తర్పణాలకు కావలసిన తిలలు, దర్భలు, పుస్తకాలు అన్నీ కూడా సిద్ధంగా పెట్టుకోవాలి. ఎందుకంటే అవన్నీ ముట్టుకోకూడదు. ఈ సమయం వృధా కాకుండా గాయత్రి మంత్రం మొదలైనవి ఉన్నవారు జపాలు చేసుకోవాలి. మంత్రోపదేశము పొందడానికి కూడా ఈ సమయం అతి విశిష్టమైనది

గ్రహణము తర్వాత స్నానము చేసేంతవరకు ఈ జపం మొదలైన చేసుకోవడానికి అవసరమైన సామాను తప్ప మిగిలిన బట్టలు మొదలైనవి ముట్టుకోకూడదు. అలా చేసినట్లయితే దాని గ్రహణ సూతమంటారు.

ఆశోచం లో ఉన్నవాళ్లు కూడా గ్రహణ సమయంలో స్నానం చేసి ఉపదేశములో ఉండే మంత్రాలు చేసుకోవచ్చు. ఆ మేరకు మాత్రమే వాళ్ళు ఉపయోగించుకోవచ్చు. మిగిలిన వాళ్ళని ముట్టుకోకూడదు.గ్రహణ కాలంలో నిద్రపోవడం కూడదు, తండ్రి లేని వాళ్ళు పితృతర్పణాలు, తిల తర్పణాలు తప్పనిసరిగా ఇవ్వాలి. దానాలు చేయాలి అష్టదిక్పాలకులకు గ్రహణ దోష నివారణకు ప్రార్థనా శ్లోకాలు పటించాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు గర్భంలో ఉండే శిశు రక్షణ కొరకుచక్కగాస్తోత్రాలు చేసుకోవచ్చువిడిచిన తర్వాత మోక్ష స్నానం చేయాలి. లేనట్లయితే మరల గ్రహణం వచ్చేవరకు ఆసౌచం ఉంటుంది. గ్రహణ ప్రారంభంలో సంకల్పం చేసి స్నానం చేయాలి. గ్రహణ సమయంలో తర్పణాలు జపాలు చేయాలి. గ్రహణం విడవడం ప్రారంభించాక దానాలు చేయాలి

గ్రహణం పూర్తి అయిన తర్వాత శుద్ధి స్నానం చేయాలిసంకల్పం చెప్పుకునేటప్పుడు తమకు అభ్యాసంలో ఉండే విధానమును అవలంబించడం మంచిది. గ్రహణనక్షత్రాలు అధమ ఫలితాలు ఇచ్చే రాశుల వారు వెండితో చంద్రబింబాన్ని బంగారంతో సూర్య నాగభింబాలని తయారుచేసి దానికి కొంచెం నువ్వులు, ఆవు నెయ్యి కంచు పాత్ర , బియ్యం, వస్త్రం, దక్షిణ వీటన్నిటిని కలిపి గ్రహణ మధ్య కాలానంతరము నందు "మమజన్మరాశి, జన్మనక్షత్ర,చతుర్ధాద్యరిష్టస్థాన స్థితగ్రహణ సూచిత సర్వారిష్ట ప్రశాంతి పూర్వక, ఏకాదశస్థానస్థిత గ్రహణ సూచిత శుభ ఫలప్రాప్త్యర్థం బింబదానం కరిష్యే" అని సంకల్పంతో దానం చేయాలి.

"ఖ్యాతో వరాహమిహిరో నృపతేస్సభాయాం" అని ఖ్యాతి పొందిన మహోన్నత పండితులు వరాహమిహిరులు. వరాహమిహిరుడు ఖగోళ శాస్త్రములోనూ, జ్యోతిషములోనూ ఉద్దండ పండితుడు. స్కంద్రత్రయ జ్యోతిష విభాగముల్లోనూ విస్తారముగా రచనలు చేసారు. అవన్నీ చాలా పెద్దపెద్ద గ్రంథాలు కావడములో,అంత పెద్ద వాటిని అవలోక నం చేయలేని ఆశక్తుల కోసం వాటిని లఘు గ్రంధాలు కూడా తానే స్వయంగా విరచించాడు.

వరాహమిహిరులు అన్ని గ్రంధాలలో చాలా ప్రసిద్ధిగాంచిన గ్రంథం "బృహత్సంహిత" . దీనికి భట్టోత్పలుని వ్యాఖ్యానం చాలా ప్రసిద్ధి చెందింది. బృహత్సంహిత అనేది పురాతన భారతీయ జ్యోతిష్య గ్రంథం. వరాహ మిహిరుడిచేత రచించబడినది. ఇందులో ఖగోళ జ్యోతిష్య భూగోళ వాతావరణ శాస్త్రాలతో పాటు అనేక అంశాలు కలిగి ఉంది. గ్రహాలు నక్షత్రాల స్థానాలు ప్రభావాలు వాటి ఆధారంగా భవిష్యత్తును అంచనా వేయడం అనే దాని గురించి వివరిస్తుంది.

**శ్రీ వరాహమిహిరాచార్య కృత బృహత్సంహిత పంచమాధ్యాయము రాహుచారము లో(1,2 శ్లో)**

**శ్లో: అమృతాస్వాదవిశేషాచ్ఛిన్నమపి శిరః కిలాసురస్యేదమ్ / ప్రాణైరపరిత్యక్తం గ్రహతాం యాతం వదన్త్యేకే**

తా|| కొంతమందిపండితుల అభిప్రాయప్రకారము రాహువు అను నామము గల అసురుడు తలఖండింప బడియూ అమృతపాన విశేషమువలన ప్రాణములను వీడక రాహు గ్రహ రూపమునొందెనని తెలుపుదురు.(బృహత్ సంహిత)

**శ్లో: ఇందర్కమండలాకృతి రసితత్వాత్ కిల నదృశ్యతే గగనే / అన్యత్ర పర్వకాలా ద్వరప్రదానాత్ కమలయోనేః**

తా: చంద్రరవుల ఆకృతిగల ఈరాహువు నలుపురంగునుగలిగియుండి (నల్లనిచాయ) బ్రహ్మయొక్కవరముచేతను గ్రహణసమయములందున రవి చంద్రులను మర్దించుచూ గోచరించును. ఇతరసమయములందున కనిపించడు.

వివరణ: పూర్వము దేవదానవులు పాలసముద్రమునుతరచుచుండగా అందు అనేక వస్తువులు ఉద్భవించిన పిదప అమృతముకూడా ఉద్భవించినది, అమృతము కొరకై దేవదానవులు యుద్దమునకు సిద్దపడగా శ్రీమహావిష్ణువు మోహినీ రూపమును ధరించి రాక్షసులకు అమృతము నీయకుండా దేవతలకు మాత్రమే అమృతము పోయుచుండెను. అదిగమనించిన రాహువును రాక్షసుడు దేవతలపంక్తిలో దేవతా రూపమును ధరించి కూర్చుండెను, దానిని గమనింపక మోహినీ రూపుడగు శ్రీవిష్ణువు వానికి కూడా అమృతమును పోయుచుండగా రవి చంద్రులు మోహినీ రూపుడగు హరికి అతను రాక్షసుడని సైగచేసిరి వెనువెంటనే శ్రీమహావిష్ణువు తన చక్రాయుధముచే ఆరాక్షసుని కంఠమును ఖండించెను గానీ అప్పటికే అమృతమును గ్రోలిన ఆరాక్షసుని శిరము ఖండించబడిననూ అమృతపాన ప్రభావముచే మరణించక శిరస్సు మొండెము వేర్వేరుగా జీవించియుండుట చూసి బ్రహ్మరాక్షసుని శిరోభాగము రాహువుగను కబందమును కేతువుగను గ్రహములగుదురని వరమొసంగెను, పూర్వవైరమును(అమృతపానమును విష్ణువునకు తెలిపినందున) సాధించుటకై అమావాస్య పౌర్ణమి సమయములలో రవిచంద్ర బింబములను పీడింతురు. దానినే మనము గ్రహణ రూపమున చూచుచున్నాము, ఆ సమయములందున మాత్రమే రాహుకే తువుల దర్శన మగును తక్కిన సమయములందున కనిపించు గ్రహములుగావు.

బృహత్ సంహిత పంచమాధ్యాయము రాహుచారములో,14, 15 శ్లోకాల్లో

**శ్లో: యోషావసురో రాహు స్తస్యవరో బ్రహ్మణాయమాజ్ఞాప్తః**
**ఆప్యాయముపరాగే దత్తహుతాంశేన తేభవతి (బృహత్ సంహిత)**

**శ్లో: తస్మిన్ కాలే సాన్నిధ్యమస్య తేనోపచార్యతే రాహుః**
**యామ్యోత్తరా శశిర్గతిర్గణిర్గేప్యుపచర్యతేతేన**

తా|| రాహువు అనుపేరుగల అసురునకు బ్రహ్మలోకమున జనులుగ్రహణ యుందును సమయమున నీకై ఉద్దేశించిహెూమాదులనుచేయుదురని వరమునిచ్చెను.ఆహెూమములతో నీవు తృప్తిచెందుమని వచించెను. అందువలన గ్రహణకాలమున హెూమ దానాదులు జరుగుచుండును. అందుచేతనే గణితమువలన చంద్రుని గతి దక్షిణ ఉత్తరము లకు చలించుచుండును

**శ్లో: కళింగవంగాన్ మగధాన్ సురాష్ట్రాన్ / మ్లేచ్ఛాన్ సువీరాన్ దరదాంశకాంశ్చ**
**స్త్రీణాంచ గర్భానసురో నిహంతి / సుభిక్షకృధ్ భాద్రపదేభ్యుపేత (బృహత్ సంహిత, రాహుచారం, శ్లో 79)**

తా|| భాద్రపదమాసమున గ్రహణము సంభవించినచో కళింగ (ఒరిస్సా) వంగ(బెంగాల్) మగధ, సౌరాష్ట్ర (సూరత్) మ్లేచ్ఛ, సువీర, దరద, అశ్మక, దేశములకు ఇబ్బందులు గలుగును, స్త్రీలకు ఇబ్బంది గలుగును. లోకమునకు సుభిక్షముగలుగును.

(భాద్రపద మాసంలో గ్రహణం ఏర్పడితే కలిగే ఫలితాలను ఈ శ్లోకం వివరిస్తుంది. ముఖ్యంగా ప్రభావాలను సంభవించినప్పుడు కలిగే వివిధ పరిణామాలను ప్రజల జీవితాల పై దాని ప్రభావాన్ని తెలియ చేస్తోంది. వివిధ ప్రాంతాలలో ప్రజలకు కష్టాలు కలుగుతాయి అయినప్పటికీ లోకానికి సుభిక్షంగా కూడా ఉంటుంది.)

**శ్లో: పాంశువిలోహితరూపః క్షత్రధ్వంసాయ భవతివృష్టేచ /**
**బాలరవి కమల సురచాపరూప భృశ్చస్త్రకోపాయ(బృహత్సంహిత శ్లో 59)**

తా|| ధళిరంగు, రక్తవర్ణమునుగలగిన గ్రహణమువలన క్షత్రియులకు, వర్షములకు అవరోధమునుగలిగించును, ఉదయకాలపు సూర్యునిబోలిన పిలవర్ణము రంగు(అరుణవర్ణము) లేక కమలము ఇంద్రధనస్సులను బోలిన రంగును గలగియున్నచో శస్త్రముల వలన భయము జననాశముగలుగును. (ఈ శ్లోకం వివిధ రంగుల గ్రహణాల గురించి దాని ప్రభావాలు గురించి వివరిస్తుంది.)

**శ్లో: గ్రహణ శాంతి శ్లోకము**

**ఇంద్రోనలో దండధరశ్చ రక్షః ప్రాచేతసో / వాయు కుబేర శర్వాః !**
**మజ్జన్మ ఋక్షే మమ రాశి సంస్థే / చంద్రోపరాగం శమయంతు సర్వే !!**

గ్రహణ సమయంలో ఈ శ్లోకాన్ని రాసుకొని నుదురున కట్టుకొన వలెను.

**ఆ తదుపరి పఠించవలసిన మంత్రాలు**

శ్లో: గ్రహణ పరిహార శ్లోకము

**యో6సౌ వజ్రధరో దేవః ఆదిత్యానాం ప్రభు ర్మతః | / సహస్రనయన శ్చక్రః గ్రహపీడాం వ్యపోహతు || 1**
**ముఖం య స్సర్వ దేవానాం సప్తార్చి రమిత ద్యుతిః | / చన్ద్ర సూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు ||2**
**యః కర్మసాక్షీ లోకానాం యమో మహిషవాహనః | / చన్ద్ర సూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు ||3**
**రక్షో గణాధిప స్సాక్షాత్ ప్రలయానల సన్నిభః | / ఉగ్రః కరాళో నిరతిః గ్రహ పీడాం వ్యపోహతు || 4**
**నాగపాశధరో దేవో నిత్యం మకరవాహనః | / వరుణో జలలోకేశః గ్రహ పీడాం వ్యపోహతు || 5**
**ప్రాణరూపో హి లోకానాం వాయుః కృష్ణమృగప్రియః | / చన్ద్ర సూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు ||6**
**యో6సౌ నిధిపతి ర్దేవః ఖడ్గశూల ధరో వరః | / చన్ద్ర సూర్యోపరాగోత్థాం కలుషం మే వ్యపోహతు || 7**
**యో6సౌ శూలధరో రుద్రః శంకరో వృషవాహనః | / చన్ద్ర సూర్యోపరాగోత్థాం దోషం నాశయతు ద్రుతమ్**

గ్రహణ పరిహార శ్లోకము చంద్రుడు మరియు సూర్యుని యొక్క గ్రహణాల సమయంలో కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి పఠిస్తారు. గ్రహణాల సమయంలో ఈ శ్లోకాలను పఠించడం వల్ల ఏర్పడే దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు, ఇది మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక ప్రగతిని పెంచుతుందని భావిస్తారు.ఈ శ్లోకములు గ్రహణ సమయంలో పఠించేందుకు ఉద్దేశించబడ్డాయి, వివిధ దేవతలను ప్రార్థించడం ద్వారా గ్రహణాల ప్రతికూల ప్రభావాలను తగ్గించాలని దీని లక్ష్యం. ఈ శ్లోకాలు దేవతలను స్తుతించడమే కాకుండా, గ్రహణం యొక్క ప్రతికూలతలను తగ్గించడంలో సహాయపడతాయి.ఈ శ్లోకాల్లో వివిధ దేవతల పేర్లు ఉన్నాయి. ఉదాహరణకు, వజ్రధరుడు (ఇంద్రుడు), యముడు, వరుణుడు, వాయువు, కుబేరుడు, రుద్రుడు వంటి దేవతలను ప్రార్థించారు. ప్రతి దేవతను ఒక ప్రత్యేక లక్షణం లేదా శక్తికి సూచిస్తారు,

**డా|| ఈడ్పుగంటి పద్మజారాణి**

...

సూర్య
www.surya.com
7.9.2025



# మహిళా వికాసానికి వరం
# ఉచిత బస్ ప్రయాణ పథకం

**ఉచిత బస్సు పథకం వల్ల తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు చాలా మేలు జరుగుతోంది. ఇదివరకు నష్టాల్లో ఉంటున్న ఆర్టీసీలు.. ఇప్పుడు లాభాల బాట పడుతున్నాయి. ఎందుకంటే మహిళలు భారీ సంఖ్యలో బస్సుల్లో ప్రయాణిస్తూ.. ఆర్టీసీకి మేలు చేస్తున్నారు. వారికి అయ్యే ప్రయాణ ఖర్చులను ప్రభుత్వాలు భరిస్తూ.. నెల నెలా ఆ డబ్బును ఆర్టీసీలకు చెల్లిస్తున్నాయి. దాంతో.. ఆర్టీసీలకు భారీగా ఆదాయం వస్తోంది.**
**ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీకి మరో రకమైన ప్రయోజనం కూడా కలుగుతోంది. ఇదివరకు ప్రయాణించని చాలా ఫ్యామిలీలు ఇప్పుడు బస్సుల్లో ప్రయాణిస్తున్నాయి. దాంతో.. ఫ్యామిలీ లోని మహిళలకు జీరో టికెట్ ఇచ్చినా.. పురుషులకు టికెట్ తీయడం ద్వారా.. ఆర్టీసీకి ఆదాయం వస్తోంది. అలా.. ఎక్కువ మంది ప్రయాణాలు సాగిస్తూ.. రెవెన్యూ పెరిగేలా చేస్తున్నారు. ఆర్టీసీలో ప్రయాణిస్తూ పేద మహిళలు.. తమ గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. పనులకు వెళ్లగలుగుతున్నారు.**

భారతదేశంలో మహిళల సాధికారత మరియు వికాసాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందులో భాగంగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందించే పథకాలను అమలు చేస్తున్నాయి. తెలంగాణలో 'మహాలక్ష్మి' పథకం, ఆంధ్రప్రదేశ్లో 'స్త్రీ శక్తి' పథకం మహిళలకు ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి సామాజిక-ఆర్థిక వికాసానికి దోహదపడుతున్నాయి.
ఈ పథకాలు మహిళలను ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలు మరియు కుటుంబ సంబంధాల వైపు సులభంగా ప్రయాణించేలా చేస్తున్నాయి.

**1. తెలంగాణలో " మహాలక్ష్మి పథకం" ::**
తెలంగాణ ప్రభుత్వం 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద తెలంగాణకు చెందిన అన్ని వయసుల మహిళలు, బాలికలు మరియు ట్రాన్స్జెండర్ వ్యక్తులు టీజీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్) బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. పథకం అర్హతలో ఆదాయ పరిమితి లేదు. తెలంగాణ నివాసులైన మహిళలు అందరూ దీనిని ఉపయోగించుకోవచ్చు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ మొదలగు బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చును. రాష్ట్ర సరిహద్దుల్లోపల మాత్రమే ఈ ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది. ఈ పథకం



అమలు తర్వాత, 2025 జూలై నాటికి 200 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయి, మహిళలు దాదాపు 6,700 కోట్ల రూపాయలు ఆదా చేశారని నివేదికలు చెబుతున్నాయి.
ఈ పథకంలో నవీకరించబడిన ఆధార్ లేదా ఇతర అధీకృత గుర్తింపు కార్డులు చూపిస్తే, టీజీఎస్ఆర్టీసీ మహిళలకు జీరో టికెట్లు జారీ చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ బంధాలను బలోపేతం చేయడంలో ఈ పథకం కీలకంగా మారింది. అట్లే ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సందర్శనలు మరియు పుణ్యక్షేత్రాల ప్రయాణాలకు ఇది సహాయపడుతోంది.

**2. ఆంధ్రప్రదేశ్లో " స్త్రీ శక్తి " పథకం ::**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) నుంచి 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది.
ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ నివాసులైన అన్ని బాలికలు, మహిళలు మరియు ట్రాన్స్జెండర్ వ్యక్తులు ఏపీఎస్ఆర్టీసీ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్) బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకం ఐదు కేటగిరీల బస్సులను కవర్ చేస్తుంది మరియు దాదాపు 2.62 కోట్ల మహిళలు లబ్ధి పొందుతారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ మరియు మెట్రో ఎక్స్ప్రెస్ మొదలగు బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చును.
రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. జీరో ఫేర్ టికెట్లు జారీ చేయబడతాయి, మరియు అర్హత కోసం ఆంధ్రప్రదేశ్ చిరునామాతో ఒరిజినల్ ఆధార్ కార్డు అవసరం. మొదటి 30 గంటల్లోనే దాదాపు 12 లక్షల మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారు. ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబనను పెంచడానికి రూపొందించబడింది.

**ఈ పథకాలు మహిళా వికాసానికి ఏ విధంగా తోడ్పడుతున్నాయి?**
::ఉచిత బస్ ప్రయాణ పథకాలు మహిళల సామాజిక-ఆర్థిక వికాసానికి దోహదం చేస్తున్నాయి. భారతదేశంలో సరసమైన ధరల రవాణా సదుపాయాలు లేకపోవడం వల్ల, పురుషులతో పోలిస్తే, మహిళలు, ఎక్కువగా నడిచి మాత్రమే పనికి వెళ్తారు. ఈ పథకాలు ఆర్థిక భారాన్ని తగ్గించి, మహిళలు దూర ప్రాంతాల్లో కూడా ఉద్యోగాలు చేపట్టేలా చేస్తున్నాయి. దీంతో వారి ఆదాయం పెరుగుతుంది.




**1. ఆర్థిక స్వావలంబన మరియు పేదరిక నిర్మూలన ::**

ప్రయాణ ఖర్చులు తగ్గడంతో మహిళలు ఆదా చేసిన డబ్బును పోషకాహారం, పిల్లల విద్య మరియు ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు, ఢిల్లీలోని ఇలాంటి పథకం మహిళల నెలవారీ రవాణా ఖర్చులను తగ్గించి, చాలా మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చిందని నివేదికలు చెబుతున్నాయి. ఇది పేదరిక నిర్మూలనకు దోహదపడుతుంది మరియు మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి సహాయపడుతుంది.

**2. విద్య మరియు ఉద్యోగ అవకాశాలు ::**

ఉచిత రవాణా మహిళలు విద్యా సంస్థలు మరియు ఉద్యోగ స్థలాలకు సులభంగా చేరుకోవడానికి అనుమతిస్తుంది. ఇది మహిళల ఉపాధి రేటును పెంచుతుంది మరియు లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది.

**3. సామాజిక మరియు ఆరోగ్య ప్రయోజనాలు ::**

మహిళల చలనశీలత పెరగడంతో వారు ఆరోగ్య సేవలు, కుటుంబ సందర్శనలు మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారు. ఇది మహిళల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు సమాజంలో వారి పాత్రను బలోపేతం చేస్తుంది. గ్రామీణ మహిళలకు ఇది కుటుంబ బంధాలను బలపరుస్తుంది మరియు స్వాతంత్ర్యాన్ని అందిస్తుంది.

**మహిళా వికాసంలో కొన్ని రుజువులు::**

1. తెలంగాణలోని కామారెడ్డి ప్రాంతానికి చెందిన గిరిజన మహిళలు, సీజన్ లో ప్రతీరోజు సుమారు వంద కి. మీ.
దూరంలో వున్న, జగిత్యాల ప్రాంతానికి, బస్సులో ఉచితంగా ప్రయాణించి, తాము సేకరించిన అటవీ ఉత్పత్తులు మొర్రి పళ్ళు, సీతాఫలాలు అమ్ముతుంటారు.
2. స్టీలు పాత్రలు, బొట్టుబిళ్ళలు, పూసల పేర్లు వీధిలో తిరుగుతూ అమ్మే అల్పాదాయ మహిళలు, ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా, వివిధ పల్లెలు పట్టణాలకు చిరువ్యాపారం కోసం నిత్యం వెళ్తున్నారు.
3. పట్టణాలలో చిన్న పనులలో కుదురుకున్న మహిళలకు తాము ఉంటున్న పల్లెల నుండి లేదా పట్టణ శివారు ప్రాంతాల నుండి, పని ప్రదేశానికి ఈఉచిత ప్రయాణం ద్వారా నిత్యం వెళున్నారు. అయితే, అదే సమయంలో, ఈ పథకాలు బస్సులలో రద్దీ పెరగడం, నిర్వహణ ఖర్చులు వంటి సమస్యలు సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నాయి. అయినప్పటికీ, మహిళల వికాసానికి ఇవి ఒక ముఖ్యమైన అడుగనే చెప్పవచ్చు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని ఉచిత బస్ ప్రయాణ పథకాలు మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తూ, లింగ సమానత్వాన్ని సాధించడంలో కీలకంగా నిలుస్తున్నాయి. ఈ పథకాలు కేవలం ప్రయాణ సదుపాయం మాత్రమే కాకుండా, మహిళల స్వప్నాలకు మార్గం. ప్రభుత్వాలు ఈ పథకాలను మరింత విస్తరించి, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మహిళా వికాసాన్ని మరింత వేగవంతం చేయవచ్చు. ఇలాంటి చర్యలు భారతదేశం మొత్తం మహిళల సాధికారతకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.




**నిబంధనలు సడలింపు**

తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం చెయ్యాలి అనుకునే మహిళలు.. ఆధార్ కార్డు మాత్రమే చూపించాల్సిన అవసరం లేదు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని అడ్రెస్ ఉన్నప్పటికీ.. తెలంగాణలోనే నివసిస్తున్నట్లుగా ప్రూఫ్ కోసం.. ఏదైనా వేరే కార్డును చూపించవచ్చు. అంటే.. రేషన్ కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కార్డ్, పాన్ కార్డు ఇలా ఏదైనా.. లోకల్ అడ్రెస్ ఉండే కార్డు చూపిస్తే, వారికి ఉచిత బస్సు సౌకర్యం లభిస్తుంది అని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ స్పష్టం చేశారు. ఇదివరకు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత.. చాలా మంది తమ అడ్రెస్ని తెలంగాణకి మార్చుకున్నారు. కానీ.. అడ్రెస్ మారినా, ఆంధ్రప్రదేశ్ అనే పేరు మారట్లేదు. అది ఇంకా తెలంగాణగా మారట్లేదు. ఇది చాలా విషయాల్లో ఇలాగే ఉంది. ఆధార్ కార్డుల విషయంలోనూ ఇలాగే అవుతోంది. అందువల్ల చాలా మంది మహిళల ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ అని ఉంటుంటే.. కండక్టర్లు.. టికెట్ కొనాల్సిందే అంటున్నారు. ఇది గొడవలకు దారితీస్తోంది. దీనికి ఇప్పుడు చెక్ పెట్టినట్లైంది. ఇకపై తెలంగాణలో ఉంటున్న మహిళలు.. లోకల్ అడ్రెస్ ఉన్న ఏదైనా కార్డును తీసుకెళ్లి.. కండక్టర్కి చూపిస్తే, జీరో టికెట్ తీసుకొని ఉచిత బస్సు ప్రయాణం చెయ్యవచ్చు. తద్వారా వారు కూడా ఈ పథకాన్ని పొందగలరు. ఒకవేళ ఎవరైనా కండక్టర్లు.. జీరో టికెట్ ఇవ్వడం కుదరదు అని అంటే.. టోల్ ఫ్రీ నంబరు 040 69440000కి కాల్ చేసి కంప్లైంట్ చెయ్యవచ్చు. ఇది ప్రభుత్వమే అధికారికంగా చెప్పిన మాట కాబట్టి.. ఇక వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు.

**100 శాతం ఆక్యుపెన్సీతో బస్సులు**

ఇదివరకు బస్సుల్లో ఆక్యుపెన్సీ తక్కువగా ఉండేది. ఇప్పుడు దాదాపు 100 శాతం ఆక్యుపెన్సీతో బస్సులు నడుస్తున్నాయి. చాలా బస్సుల్లో కూర్చోడానికి సీట్లు కూడా లేక.. ప్రయాణికులు నిల్చొని ప్రయాణి స్తున్నారు. కొన్ని చోట్ల సీట్ల కోసం కుస్తీలు కూడా చూస్తున్నాం. ఇలా ఈ పథకం చక్కగా అమలవుతోంది. కొంతమంది పురుషులు.. మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని అవమానిస్తూ మాట్లాడు తున్నారు. అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఇలా ప్రయాణించడం మహిళల హక్కు. వారిని అవమానిస్తూ మాట్లాడటం అంటే.. అది చట్ట విరుద్ధమే. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం సరైన చర్య అవుతుంది.

**బస్సుల సంఖ్య పెంచాలి**

అంతా బాగానే ఉన్నా.. బస్సుల సంఖ్య పెంచాల్సి ఉంది. చాలా జిల్లాల్లో బస్సులు ఏమాత్రం సరిపోవట్లేదు. ముఖ్యంగా పురుషులు నిల్చొని ప్రయాణించాల్సి వస్తోంది. ప్రతీ ప్రయాణికుడూ కూర్చొని ప్రయాణించే హక్కు కలిగివుంటారు. ఆ హక్కును దూరం చేయడం ఆర్టీసీకి న్యాయం కాదు. సీట్లు లేని బస్సు ఎవరు ఎక్కమన్నారు అనే ప్రశ్నలు ఒక్కోసారి డ్రైవర్ల నుంచి వస్తున్నాయి. కానీ బస్టాండ్కి వచ్చే ప్రతీ బస్సూ.. రద్దీగానే ఉంటే.. ఇక ప్రయాణికులు చేసేదేముంటుంది? ఆదాయం పెరుగుతోంది కాబట్టి.. ఆ డబ్బుతో బస్సుల సంఖ్యను పెంచితే, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తారు. ఆర్టీసీలో మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి.

– అశోక్ గుంటుక
9908144099



సూర్య
www.suryaa.com
7.9.2025

# ఉపాధ్యాయ దినోత్సవం

అది లక్ష్మీ నగరం పాఠశాల. ఎనిమిదో తరగతి విద్యార్థులంతా ప్రత్యేకంగా సమావేశమై సెప్టెంబరు ఐదో తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించేందుకై రెండు రోజుల ముందే ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తరగతిలో చురుకుగా ఉండే సీత, రాధ, రాము, రాకేశ్ ల నాయకత్వంలో కార్యక్రమం కొనసాగాలని తమ తరగతి సహచరుడు రాజు ఆధ్వర్యంలో విద్యార్థుంతా తీర్మానించారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులను ఉపన్యసించడానికి, పాటలు పాడేందుకు ఎంపిక చేశారు. తదుపరి ఈ విషయం ప్రధానోపాధ్యాయునికి తెలియజేశారు. చిన్న పిల్లలైనప్పటికీ విద్యార్థుల్లో ఉపాధ్యాయ దినోత్సవం జరపాలని ఆలోచన రావడమే గొప్ప విషయమని ఆశ్చర్యపడిన ప్రధానోపాధ్యాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అనుమతితో విద్యార్థులు కార్యక్రమ నిర్వహణకు మైకు, స్పీకర్లు వేదికను ఉపయోగించుకునేందుకు నిర్ణయించారు. ఉపాధ్యాయ దినోత్సవమంటేనే ఉపాధ్యాయులను సన్మానించడం కనుక ఏం చేయాలి? ఎలా చేయాలి? అని విద్యార్థులు పదేపదే చర్చించారు. పది మంది ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించడం ఖర్చుతో కూడుకున్న పని, తమ తరగతి విద్యార్థులు చెప్పిన పనులు చేయగలరు కానీ డబ్బులు పెట్టలేరు కనుక కార్యక్రమం నిర్వహించడం ఎలాగని? వారు తర్జనభర్జన పడ్డారు. ఇంతలో రాకేశ్ మదిలో తళుక్కున ఒక ఆలోచన మెరిసింది. పాఠశాల ఆవరణలో గల పచ్చని, ఎర్రని పూల చెట్ల నుండి చిన్న చిన్న పూల కొమ్మలు కోసి వాటిని పూలగుత్తుల్లాగా తయారు చేసి ఉపాధ్యాయులకు బహూకరిద్దామని అనగానే సీతా, రాము మంచి ఆలోచన అని రాకేశ్ ను బలపరిచారు. దండలు వేయకుండా పూల గుత్తులు ఇవ్వడం బాగుండదని రాధ అభిప్రాయపడి తాను తమ ఇంటి పరిసరాల్లోగల మందార, చేమంతి పువ్వులు, వాటి ఆకులు సేకరించి వాళ్ళమ్మ సహకారంతో పది దండలు అందంగా అల్లుకొని తెస్తానని హామీ ఇచ్చింది. రాకేశ్, రాధలు పూలగుత్తులు, దండలు తెస్తామనేసరికి తామూ ఏదో ఒకటి చేయాలని భావించిన సీతా, రాము వాళ్ళ అమ్మ నాన్నలను అడిగి ఉపాధ్యాయులను సన్మానించడానికి తమవంతుగా తమ ఇంటి నుండి చెరో ఐదు తువ్వాళ్ళు తెస్తామని చెప్పారు. మొత్తానికి సన్మాన కార్యక్రమానికి కావలసిన వస్తువులు సమకూరడంతో, ఇక అందరూ కలిసి సభ నిర్వహణ గురించి ఆలోచించారు. తమతోపాటు అన్ని విషయాల్లో చురుకుగా పాల్గొనే రాజుకు సభ ఏర్పాటు, నిర్వహణ బాధ్యతను అప్పగించారు. తాము కూడా తోడ్పాటునందిస్తామని రాధ, రాము అతనికి హామీ ఇచ్చి ఉత్సాహపరిచారు.




ఐదవ తేది ఉదయమే పాఠశాలకు చేరుకున్న సీత, రాధ, రాము, రాకేష్, పూల గుత్తులు, దండలు, తువ్వాళ్ళు తీసుకొని వచ్చారు. ఇంకా రాజు వెంటనే కార్యక్రమ నిర్వహణకు వేదికను మైకును సిద్ధం చేశాడు. ప్రార్థనానంతరం కార్యక్రమం ప్రారంభించిన రాజు పిల్లల కేరింతల మధ్య ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను వేదికపైకి ఆహ్వానించాడు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను రెండు మాటల్లో తెలిపిన రాజు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుర్చీలలో కూర్చోబెట్టి తదుపరి తమ తరగతి విద్యార్థులందరినీ వేదిక పైకి పిలిచి వంతులవారీగా మొదట పూలగుత్తులు ఇప్పించి ఆపై దండలు వేయించి తువ్వాళ్ళు కప్పి సన్మానించి తమ కృతజ్ఞతను చాటారు.

ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందమంతా ఎనిమిదో తరగతి విద్యార్థులు చేసిన సత్కారాన్ని పలు విధాలా ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు "ఉపాధ్యాయ దినోత్సవం" ప్రాముఖ్యతను వివరించారు. ఆపై కొందరు విద్యార్థులు మాట్లాడి, పాటలు పాడి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కొనియాడారు. విద్యార్థుల చొరవను మెచ్చుకున్న ఉపాధ్యాయులు సన్మానాన్ని నిర్వహించిన ఎనిమిదవ తరగతి విద్యార్థులందరికీ ప్రోత్సాహకంగా తమ తరఫున పెన్నులను బహుకరించారు. తదుపరి పాఠశాల విద్యార్థులందరికీ చాక్లెట్లు పంపిణీ చేయించారు. "ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం" సంతృప్తికరంగా పూర్తవడంతో విద్యార్థులు ఎంతో సంతోషించారు.

నాగరాజు కామర్సు,
(92480 93580)

# వేల మెదళ్లను వెలిగించే దారిదీపం పుస్తక పఠనం !

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంథాలయమే. విజ్ఞాన సముపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని వ్యతిరేకించిన వాడు నిక్కంగా అపర అజ్ఞాని అవుతాడు. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంథాలయంలో పుస్తక దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది, ప్రపంచం కళ్ల ముందు కదలాడుతుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 సెప్టెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక పఠన దినోత్సవం (నేషనల్ రీడ్ ఏ బుక్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. పుస్తకాలు చదవడం ఓ నిత్య అభిరుచిగా మారాలి. పుస్తకం చదవని రోజు మనసు కుదురుగా ఉండకూడదు. మనం చదువుకున్న రోజుల్లో పాఠ్య పుస్తకాలు చదువుతాం, ఉద్యోగ ఉపాధుల్లో మునిగినపుడు కూడా తీరిక సమయాల్లో పలు ఆసక్తికర పుస్తకాలను పఠించడం అనబడే అలవాటును కొనసాగించాలి. ఈ రోజున ప్రత్యేకంగా పిల్లలు లేదా సీనియర్ సిటిజన్స్ సమక్షంలో వారికి నచ్చిన కథలు లేదా ఆసక్తికర అంశాలకు సంబంధించిన పుస్తకాలను గట్టిగా చదివి వినిపించడం కూడా చేయవచ్చు. దీని వల్ల మనకే కాకుండా విన్న వారికి కూడా జ్ఞానం కొంత వరకైనా అబ్బుతుంది. పుస్తకాలు వెలకట్టలేని వినోదాలు, విజ్ఞానాన్ని అందించే ఉపకరణాలు, కాల యంత్రాలు కూడా. కామిక్ పుస్తకాలు, ఈ-పుస్తకాలు, ఆడియో పుస్తకాలు కూడా నేటి డిజిటల్ ప్రపంచంలో అందుబాటులోకి రావడం శుభపరిణామం. పిల్లలతో రోజు 10 నిమిషాలు కథల పుస్తకాలు చదవడంతో వారిలో ఆశావహ దృక్పథం క్రమంగా పెరుగుతుందని గమనించారు.

లుక్ కల్చర్ వద్దు - బుక్ కల్చరే ముద్దు:

డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంథాలయాలు అనాథలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బొమ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం



పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్తక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంథాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక పఠన దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా మనకు నచ్చిన ఒక కొత్త పుస్తకాన్ని చదవడం, పుస్తక పాఠక ప్రేమికులను సన్మానించుకోవడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు.

**పుస్తక పఠన ప్రయోజనాలు:**

ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్తక పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం, మానసిక ఒత్తిడిని తగ్గడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షణీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభంగా పెరుగుతాయి.

నేటి ఆధునిక యువత గ్రంథాలయ దర్శనం చేస్తూనో లేదా నిదానంగా ఓ మూలన కూర్చొని అవసరం అనుకున్న పుస్తకాన్ని కొనుక్కొని పఠన ప్రపంచంలో మునిగిపోతూనో, జ్ఞాన సాగరం ఈదుతూ, ఎవరెస్టు శిఖరమంత ఎదుగుతూ, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన జ్ఞాన సంపన్నులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం, దానిలోని భావరసాన్ని మస్తిష్కంలో నింపుకుందాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
7.9.2025
ఆదివారం అనుబంధం

ప్రస్తుత కాలంలో సినిమా అంటే కేవలం వినోదం అనే నమ్మే దర్శకులు కూడా చాలామంది ఉన్నారు. అయితే అలాంటి దర్శకులు సక్సెస్ కూడా అవుతున్నారు. లాజిక్స్ ఏమీ అవసరం లేదు జస్ట్ మూడు గంటల పాటు ప్రేక్షకుడిని నవ్విస్తే చాలు అని బలంగా నమ్మి కొంతమంది సినిమాలు తెరకెక్కిస్తున్నారు. అనుదీప్ కె.వి దర్శకత్వంలో వచ్చిన జాతి రత్నాలు సినిమా అలాంటిదే, కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మ్యాడ్ సినిమా కూడా అలాంటిదే. ఇప్పుడు అదే కోవాలోకి చేరుతుంది, సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన లిటిల్ హార్ట్స్ సినిమా. రేపు విడుదల కాబోయే ఈ సినిమా ప్రీమియర్ షోస్ ఆల్రెడీ కొన్నిచోట్ల మొదలైపోయాయి. ఈ లిటిల్ హార్ట్స్ ఎంతమంది హార్ట్స్ ను గెలిచిందో ఇప్పుడు చూద్దాం.

**కథ :**

వాస్తవానికి పెద్దగా చెప్పుకునే కథ ఈ సినిమాలో మనం కనిపించదు. సైనిక్ పూర్ లో ఉండే అఖిల్ అనే ఒక అబ్బాయి లైఫ్ లో జరిగిన కొన్ని ఇన్సిడెంట్ ని దర్శకుడు కథగా మలిచాడు. ప్రతి తండ్రి కోరుకున్నట్లే సినిమాలో అఖిల్ తండ్రి కూడా తన కొడుకు మంచి ప్రయోజకుడు అవ్వాలి అనుకుంటాడు. బీటెక్ చదివితే మంచి ప్రయోజకుడు అయిపోయినట్లే అనే ఆలోచనతో ఉంటాడు. కానీ అఖిల్ కి సొంత ఇష్టాలు కొన్ని ఉంటాయి. ఎంసెట్లో ఫెయిల్ అయినందువలన అఖిల్ లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్ లో జాయిన్ అవుతాడు. అక్కడ కాత్యాయిని పరిచయం అవుతుంది. వీళ్ళిద్దరి మధ్య జరిగే కథ ఈ సినిమా. అఖిల్ (%వీశీబశ్రీఱ%) క్యాత్యాయిని (%వాష్త్రఱఝఱఅఱ ఛీఝస్త్రుఝతీఝఎ%) మధ్య పరిచయం ఎలా ఏర్పడింది.? అది ఎలా ప్రేమకు దారితీసింది.? చివరకు ఇద్దరు ఒకటయ్యారా అనేది సినిమా కథాంశం.

**విశ్లేషణ:**

ప్రతి దర్శకుడికి సినిమా తీసినప్పుడు మైండ్ లో ఒక ఉద్దేశం ఉంటుంది. అలానే సాయి మార్తాండ్ ఈ సినిమా రాసినప్పుడు కేవలం ప్రేక్షకుడిని నవ్విద్దాం అనే ఉద్దేశాన్ని పెట్టుకున్నట్లు ఉన్నాడు. అదే శైలిలో సినిమాను తెరకెక్కించాడు. 90 స్ కిడ్స్ జీవితాల్లో ఉన్న కొన్ని అంశాలను, వాళ్లు ఎక్స్పీరియన్స్ చేసిన అనుభూతులను వెండితెరపై ఆవిష్కరించాడు. అలా ఆవిష్కరించడంలో కూడా బానే సక్సెస్ అయ్యాడు. అందుకే కథను మొదలుపెట్టేటప్పుడే జియో సిమ్ కు రాకముందు జియో సిమ్ వచ్చిన తర్వాత అంటూ మొదలుపెట్టారు. ఎమోషనల్ సీన్స్ లో కూడా నవ్వించే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యాడు.

మౌళి యాక్టింగ్ చాలా నేచురల్ గా అనిపించింది. ముఖ్యంగా మౌళి కామిక్ టైమింగ్ చాలా మందికి తెలిసిందే. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వకముందే తన యూట్యూబ్ వీడియోస్ తో చాలా మందిని ఆకర్షించాడు మౌళి. ఈ సినిమాలో కూడా అదే స్థాయిలో అందరినీ ఆకట్టుకుని నవ్వించాడు. ఉన్న పరిధిలో శివాని నాగారం బాగా చేసింది. తండ్రి పాత్రలో నటించిన రాజీవ్ కనకాల ఫర్ఫెక్ట్. సినిమా చివరి వరకు రాజీవ్ కనకాల ఉంటారు. మౌళి స్నేహితులుగా నటించిన నిఖిల్ అబ్బూరి, అలానే మధు అనే పాత్రలో చేసిన వ్యక్తి కూడా విపరీతంగా నవ్వించారు. ముఖ్యంగా మధు అనే పాత్ర కామెడీ టైమింగ్ బాగా వర్కౌట్ అయింది.

ముఖ్యంగా ఈ సినిమాకి మంచి ప్లస్ పాయింట్ సింజిత్ అందించిన మ్యూజిక్. పాటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. కొన్నిచోట్ల బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగుంది. ముఖ్యంగా ఒక సాడ్ సాంగ్ ని ఫన్నీ వేలో కంపోజ్ చేసిన విధానం ప్రేక్షకుడిని విపరీతంగా నవ్వించింది. బాధని ఆనందాన్ని ఒకే పాటలో చెప్పడం కొత్తగా అనిపించింది. ఆశ్చర్యకరంగా ఆ పాటలోని ఇదేం పాట రా అనే లిరిక్ కూడా వస్తుంది.

ఓవరాల్ గా ఈ సినిమా చూస్తుంటే నవ్వుకుంటూ వెళ్లిపోతాం కాబట్టి పెద్దగా తప్పులు ఎవరు కనిపెట్టారు. అలానే అంత పెద్ద తప్పులు కూడా ఈ సినిమాలో ఉండవు. కేవలం ఆడియన్స్ ని నవ్వేద్దాం అనే ఉద్దేశంతో ఉన్నారు కాబట్టి సినిమాటిక్ లిబర్టీ తీసుకొని చాలా విషయాలను దాటేశారు.

అయితే సినిమా క్లైమాక్స్ కు ముందు ప్రీ క్లైమాక్స్ లో సినిమాను లాగ్ చేసిన ఫీలింగ్




కలుగుతుంది. వాస్తవానికి సినిమాను కొన్ని సందర్భాలలో ఎండ్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇంతకుముందు చాలా సినిమాల్లో కూడా అలా జరిగాయి. కానీ దర్శకుడు శుభం కార్డు వెయ్యాలి అని నిశ్చయించుకున్నట్లు సినిమాని చివరి వరకు నడిపాడు. కేవలం జియో సిమ్ వచ్చిన తర్వాత ఆపేయకుండా కోవిడ్ దాటిన తర్వాత కూడా సినిమా కథను చూపించాడు. క్లైమాక్స్ మాత్రం అద్భుతంగా డీల్ చేసాడు. ముఖ్యంగా క్లైమాక్స్ లో కూడా నవ్వులు పూయించాడు. ఎడిటింగ్ విషయంలో కొద్దిపాటి దృష్టి పెట్టి సినిమాను ట్రిమ్ చేసి ఉంటే ఇంకా బాగుండేది.

ప్లస్ పాయింట్స్ ః రైటింగ్, మౌళి కామెడీ టైమింగ్, సింజిత్ మ్యూజిక్, సాహిత్యం, ప్రొడక్షన్ వాల్యూస్

మైనస్ పాయింట్స్ ః పెద్దగా స్టోరీ ఏం లేదు. లాజిక్స్ మిస్. సినిమా ప్రీ క్లైమాక్స్, కొన్ని లాగ్ సీన్స్

**మొత్తంగా :** లాజిక్కులు విడిచిపెడితే, లిటిల్ హార్ట్స్ కనెక్ట్ అయినట్లే

---

**( పంతంగి శ్రీనివాస రావు, 9182203351)**

బ్యాంకింగ్ వ్యవస్థలో కనపడని అక్కౌంటింగ్ మోసం జరుగుతుందనే విషయం చాలా మందికి తెలియదు. కొద్దిమందికి తెలిసినా మనం అంతగా నష్ట పోవడం లేదుగా! ఈ చిల్లర అమౌంట్ పోతే ఏమవుతుందనే నిర్లక్ష్యంతో పట్టించుకోరు. అలా కొద్దిపాటి చిల్లర కొన్ని లక్షల కష్టమర్లది కలిపితే కొన్ని వేల కోట్లు లూటీ జరుగుతుంది ప్రజల నుంచి. ఇదంతా కార్పొరేట్ మోసం. ఈ మోసంపై ఒక కామన్ మాన్ పోరాటం " హిస్సా బ్ బరాబర్ " అనే హిందీ మూవీ లో సెటైర్ గా వివరించే ప్రయత్నం చేశాడు దర్శకుడు ' అశ్వినీధీర్ '. ఇది లక్కీ భాస్కర్ మూవీ కాన్సెప్ట్కు పూర్తి విరుద్ధమైన మూవీ.

రైల్వే డిపార్ట్ మెంట్ లో ఒక టికెట్ కలెక్టర్ గా పనిచేసే రాధే మోహన్ శర్మ బ్యాంక్ ఖాతాలో చిన్న తేడా వస్తుంది. అది కూడా కేవలం. రూ. 27.50 పై. లు మాత్రమే.. వాస్తవానికి ఈ తేడాను ఏ కస్టమర్ కూడా పట్టించుకోడు. అయితే, ఈ చిన్న తేడా గురించి అలుపెరుగని పోరాటం చేస్తాడు అతను. గణితాన్ని ఇష్టపడే మరియు సరళమైన జీవితాన్ని గడిపే అతను ఈ తేడాను క్రమ శిక్షణ రాహిత్యంగా భావించి సంబంధిత బ్యాంక్ కు వెళ్లి కంప్లయింట్ ఫైల్ చేస్తాడు. బ్యాంక్ అధికారి దానిని అతి తేలికగా తీసుకున్నా కూడా అతను వదలడు.




అతను మానవ కాలిక్యులేటర్. చాలా మందికి వారి వారి బాలన్స్ షీట్లను పరిష్కరించడంలో సహాయం చేస్తాడు. అలాగే కొంతమందికి బ్యాంక్ అకౌంట్స్ లో వచ్చే తేడాల గురించి వివరిస్తుంటాడు. ఇలా వచ్చే కొద్దిపాటి తేడాలు, ఇంకా ఇంటరెస్ట్ కలపడానికి సాంకేతిక సమస్యలతో ఒక రోజు ఆలస్యం అయితే మొత్తం ఎన్ని వేల కోట్లు ఖాతాదారులు నష్ట పోతారో అంకెల శాతం శాస్త్రీయంగా వివరిస్తాడు. ఇంకా బ్యాంక్ పట్టించుకోక పోతే రిజర్వ్ బాంక్ వరకు సమస్యను తీసుకు వెళ్లి వైరల్ చేస్తాడు.

ఎవరో తన ఖాతాలోనికి తమకు నచ్చిన విధంగా జోడించడానికి లేదా తీసి వేయడానికి యాక్సెస్ కలిగి ఉండటం అసౌకర్యంగా భావిస్తాడు అతను. ఇలా ఒక కార్పొరేట్ బ్యాంక్ బిలియన్ డాలర్ల కుంభకోణాన్ని హైలెట్ చేస్తాడు. ఖాతా దారులకు వివరించి, వారు తమ ఖాతాలను రద్దు చేసుకునేలా చేస్తాడు. ఇది బ్యాంక్ యాజమాన్యానికి మింగుడు పడదు. న్యాయ పోరాటం చేసిన అతని ఫిర్యాదు కోర్టులో వీగి పోతుంది.

బ్యాంక్ హెడ్ అతనిపై కక్ష పెంచుకుంటాడు. అతను రైల్వే సంస్థకు జమ చేసే మెంత్తంలో కొద్దిపాటి చిల్లర తేడా చూపించి సస్పెండ్ అయ్యేలా చేయడమే కాకుండా, అతని ఇంటిని కూల్చి వేయడం, తప్పుడు కేసులో అతడిని జైలుకు పోయేలా చేయడం వంటి చర్యలు చేసినా,అతడిని బహిరంగంగా అవమానించినా అతను వెనుకకు తగ్గడు.

ఇది ఇలా ఉండగా రైలులో డైలీ ప్రయాణం చేసే ఒక యువతి పరిచయం అవుతుంది, ఆ టికెట్ కలెక్టర్ కు. ఆ తర్వాత తాను ఎదుర్కొనే పోలీస్ కేసులో అధికారిణి అని తెలుతుంది. ఇంకో ట్విస్ట్ ఏమిటంటే ఆమెను గణితంలో మార్కులు తక్కువగా వచ్చాయని సుమారు దశాబ్దం క్రితం పెళ్ళి చూపుల్లో తిరస్కరించిన యువతి అని తేలుతుంది. మరి ఇంతకాలం ఆమె వివాహం చేసుకోకుండా ఎందుకు ఉండిపోయిందో లాజిక్ కు అందదు.

**మరో లాజిక్ కు అందని ట్విస్ట్** ..హీరోకు కొడుకు ఉంటాడు. మరి భార్య నుంచి అతడు ఎందుకు విడిపోయాడో అసంపూర్తిగా ఉంది. చివరిలో మొత్తం సినిమాటిక్ ముగింపు ఇచ్చాడు. ఇది సాధారణ ప్రేక్షకుల కోసం కావచ్చు. ఎంతో టెంపో గా సినిమాను నడిపి ఇలా బలం లేని సాధారణ ముగింపుతో శుభం కార్డు వేశాడు దర్శకుడు. ఇక రాధే మోహన్ శర్మ పాత్ర చాలా ఆదర్శవంతంగా ఉంది, ఈ పాత్రను ఆర్. మాధవన్ చాలా సహజంగా పోషించాడు. సాధికారత కలిగిన మహిళగా, ఇన్స్పెక్టర్ పాత్రలో గ్లామర్ లేక పోయినా కీర్తి కుల్ హారి ఆ పాత్రలో చాలా హుందాగా ఇమిడిపోయింది.సబ్జెక్టు మాత్రం సామాజిక కోణాన్ని బహిర్గతం చేసేలా ఉంది. ఈ సామాన్యుల, మధ్య తరగతి జీవుల పెట్టుబడి కొందరు ఎగవేసే పెత్తందార్లు కు కట్ట బెట్టే విధం ను సినిమా ప్రారంభంలో బ్యాంక్ హెడ్ ద్వారా ఒక డైలాగ్ లో పలికిస్తారు. అయితే ఈ సంభాషణను ప్రేక్షకులు అంతగా గమనించి ఉండరు. ఏదేమైనా లక్కీ భాస్కర్ బ్యాంక్ ల సొమ్మును రొటేట్ చేసే విధానాన్ని చూపిస్తే, ఈ ' హిస్సాబ్ బరాబర్ ' సామాన్యులకు జరిగే, అతనికి తెలియ

---

సైజ్ జీరో తర్వాత అనుష్క పరిస్థితి మొత్తం మారిపోయింది. చాలా రోజులు కెమెరా ముందుకు కూడా రాలేకపోయింది. ఇప్పుడు ఏదో మ్యానేజ్ చేస్తూ కొన్ని సినిమాలు చేస్తుంది. ఇప్పుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఘాటీ అనే యాక్షన్ మూవీ చేసింది. యాక్షన్ ఎపిసోడ్స్ అంటే అనుష్క ఎప్పుడో ప్రూవ్ చేసుకుంది. ఇప్పుడు మరో యాక్షన్ మూవీ అంటే హైప్ పెరిగిపోయింది. అనుష్క ఎలా చేసిందో%శొ% అనే ఆసక్తి ఉంది. మరి ఎలా ఉందో చూద్దామా..

**కథ :**

ఆంధ్ర – ఒరిస్సా బోర్డర్ దగ్గర ఉన్న తూర్పు కనుముల్లో కొంత మంది ఘాటీలు గంజాయిని సాగు చేసి.. కాష్ఠాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందల నాయుడు (చైతన్య రావు)కి ఇస్తారు. వీళ్లు అక్కడి నుంచి ఎక్స్పోర్ట్ చేస్తారు. అయితే అక్కడ ఉండే ఘాటీలకు శీలవతి అనే మేలైన గంజాయిని సాగు చేయనివ్వరు. ఎవరైనా సాగు చేస్తే వారిని చంపేస్తారు.

అక్కడే ఘాటీలుగా ఉన్న శీలవతి (అనుష్క), దేశీ రాజు (విక్రమ్ ప్రభు) గంజాయిని మోసే పని వదులకుని ల్యాబ్ టెక్నిషియన్గా దేశి రాజు, బస్ కండెక్టర్గా శీలవతి మారుతారు. అలా ప్రశాంతగా ఉంటున్న శీలవతి, దేశిరాజు జీవితంలోకి కాష్ఠాల నాయుడు, కుందల నాయుడు ఎందుకు వచ్చారు ? లిక్విడ్ గంజాయికి శీలవతి, దేశిరాజులకు ఉన్న సంబంధం ఏంటి ? మహావీర్ (జిష్ణు సేన్) అనే పెద్ద బిజినెస్ మ్యాన్ ఏం చేశాడు ? పోలీసు అధికారి విశ్వదీప్ రావత్ (జగపతి బాబు) పాత్ర ఏంటి ? అనేవి తెలుసుకోవాలంటే మూవీ చూడాల్సిందే.

**విశ్లేషణ :**

డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడిపై ఆడియన్స్ ఓ ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. కారణం ఆయన చేసిన సినిమాలు. అలాగే, ఈమధ్య వచ్చిన హరి హర వీరమల్లు మూవీ టైం లో జరిగిన పరిణామాల వల్ల ఈయనకు కాస్త సింపతీ కూడా వచ్చింది. ఈ సింపతీ పక్కన పెడితే, క్రిష్ ఓ సీన్ ను తెరపై నిండుగా ప్రేక్షకుడు సాటిస్పై అయ్యేలా చూపిస్తాడు. కానీ, అది ఈ ఘాటీ సినిమాలో కనిపించదు. సినిమా మొత్తంలో అలాంటి సీన్ కనిపించలేదు.

రెగ్యూలర్ రివేంజ్ స్టోరీ అని కాకుండా, కథను బాగానే రాసుకున్నారు. కానీ, కథనం విషయంలో మాత్రం తడబడ్డారు. సినిమా స్టార్ట్ అవ్వడం ఇంట్రెస్టింగ్గానే స్టార్ట్ అవుతుంది. కారణం ఆ ఆంధ్ర – ఒరిస్సా బోర్డర్ లోకేషన్స్ వల్ల అయి ఉండొచ్చు. తర్వాత పోను.. పోను కథనం నీరుగారిపోతుంది. నత్తనడకలా అనిపిస్తుంది.

కథ కూడా ప్రిడక్టబులే. అలాంటి కథ ఉన్న టైంలో కథనం కట్టిపడేయ్యాలి. వచ్చే సీన్ను ఆడియన్స్ ముందే పసిగట్టినా ఎ కథనంతో వాళ్లను లాక్ చేయాలి. కానీ, అలాంటి ప్రయత్నం డైరెక్టర్ నుంచి రాలేదు. సినిమా మొత్తం ఘాట్ రోడ్డులా ఉంటుంది. చూడటానికి బానే ఉన్నా.. ఎక్కువ సేపు ప్రయాణించలేం కదా.

ఫస్ట్ హాఫ్లో హీరో హీరోయిన్ ఇద్దరు ఉంటారు. కథను నడిపిస్తారు. ఇంటర్వెల్ తర్వాత ఓ ట్విస్ట్ ఇచ్చినట్టు ఇచ్చి సెకండాఫ్కి తీసుకెళ్తారు. అక్కడ హీరోయిన్ ఒకరే ఉంటారు. అనుష్క యాక్షన్ సీన్స్కి కొదవల లేదు. అయినా ఎక్కడా కూడా ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా ఉండదు. ఆ యాక్షన్ సీన్స్ అన్నీ చూసిన తర్వాత కాష్ఠాల నాయుడు, కుందల నాయుడు లాంటి బలమైన వ్యక్తులకు ఓ అమ్మాయి ఒంటరిగా పోరాటం చేస్తుందా ? అంతలా ఫైట్ చేస్తుందా ? అనే ఫీలింగ్ కలుగుతుంది. సినిమా విషయం లో లిబర్టీస్ తీసుకోవచ్చు. కానీ, అవి ఇక్కడ కాస్త మితిమీరాయని అనిపిస్తుంది.

అలాగే హీరోయిన్ అప్పటి వరకు కూల్గా ఉండి వెంటనే అంత వయోలెంట్గా మార డం పది ఇరవై మంది వచ్చినా.. కొట్టిపడేయ్యడం ఎక్కడా కూడా కన్విన్సింగ్గా లేదు. లీడ్ యాక్టర్ భారీ భారీ ఫైట్ సీన్స్ చేయడంతో పాటు కాస్త తెలవితేటలతో కూడా సమస్యలను సాల్వ్ చేసేలా కొన్ని సీన్స్ పెడితే, సెట్ అయ్యేదేమో.

ఇక జిష్ణు సేన్, నీరాలి పాత్రలను మొదట్లో చాలా పవర్ఫుల్గా చూపించాడు. తర్వాత అసలు ఆ పాత్రలు ఎందుకో అర్థం కాదు. అలాగే ఈ పాత్రలకు ఎండింగ్ కూడా సరి గ్గా ఇవ్వలేదు. ఈ పాత్రలే కాదు.. సినిమాలో ఇంకా చాలా అలాంటి పాత్రలు ఉన్నాయి. జగపతి బాబు పాత్ర వచ్చినప్పుడల్లా ఓ ఇరిటేషన్ ఫీల్ వస్తుంది. పాజిటివ్ రోల్ అయినా ఆయన చెప్పే డైలాగ్స్, పాటలు, బాడీ లాంగ్వేజ్ అలాంటి ఫీల్నను తెప్పి స్తాయి. అంటే, స్టార్ కాస్ట్ ఉన్నా వారిని సరిగ్గా వాడుకోవడంలో డైరెక్టర్ ఫెయిల్ అయ్యాడని అనిపిస్తుంది.

**ఇక ఫర్ఫామెన్స్ అంటే**

అనుష్కకు వంక పెట్టలేం. ఎమోషనల్ సీన్స్ అయినా యాక్సన్ సీన్స్ అయినా అదరగొట్టింది అనొచ్చు. ఒక మాటలో వన్ ఉమెన్ షో. విక్రమ్ ప్రభు పర్లేదు. ఆయనకు అంతకు మించి చేయడానికి స్కోప్ లేదు. రవీంద్ర విజయ్ కూడా పర్లేదు. కానీ, విలన్ పాత్ర చేసిన చైతన్య రావు మాత్రం బాగా చేశాడు. ఫేస్లో విలనిజాన్ని ఫర్ఫెక్ట్గా చూపిం చాడు. విలన్గా మరిన్ని సినిమాలు చేయొచ్చు ఆయన.




**ఇక టెక్నికాలిటీస్ గురించి**

కెమెరామెన్ను మెచ్చుకోవచ్చు. ఆ కొండలను అద్భుతంగా చూపించాడు. డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్ర డైలాగ్స్ అసలేం పెద్దగా పేలలేవు. కొన్ని డైలాగ్స్ మాత్రమే బటర్గా ఉన్నాయి. కానీ, అవి ఆయన రేంజ్ కాదు. ఎడిటింగ్కి మరింత పని చెప్పాల్సింది. మ్యూజిక్ ఓకే కానీ, సినిమాను లేపేంతగా ఏం లేదు. నిర్మాణ విలువలు బానే ఉన్నాయి.

ప్లస్ పాయింట్స్ : అనుష్క, యాక్షన్ ఎపిసోడ్స్ , లోకేషన్స్

మైనస్ పాయింట్స్ : ల్యాగ్ సీన్స్, సెకండాఫ్, కథనం, ప్రెడిక్టబుల్ స్టోరీ

మొత్తంగా చాలా లెన్తీగా ఫీల్ అయ్యే ఘాట్ రోడ్డే ఈ ఘాటీ

ఆదివారం అనుబంధం

సూర్య
www.suryaa.com

7.9.2025



# 7. 9.2025 నుంచి 13.9.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)



## మేషరాశి

**అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు**
**కృతిక 1వ పాదము**

వారం ప్రారంభంలో మిత్రుల కొరకు, దూరపు ప్రదేశాల్లో ఉండే ఆప్తుల కొరకు అధిక ఖర్చులు. వృత్తిపరమైన విషయాలలో, లాభాలలో నూతన ప్రయత్నాలు, అవకాశాలు కొత్త ఆశల్ని చిగురింపచేస్తాయి. దూర ప్రయాణాలకి అవకాశములు. నెట్వర్క్ పెంపొందించుకుంటారు. మార్కెటింగ్ రంగంలో ఉండేవారు కొత్త అవకాశాల్ని చేజిక్కించుకుంటారు. వస్తు వాహన సేకరణ కొరకు ప్రణాళికలు. తల్లి ఆరోగ్యం మీద శ్రద్ధ. వారం మధ్యలో వృత్తి పరమైన విషయాలలో గాసిప్స్ కి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. అనవసర ఖర్చుల్ని నిరోధించాలి. శత్రు రోగ రుణాలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది, స్థిరాస్తుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. భాగస్వామి తరుపు బంధువుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారాంతంలో కుటుంబ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది,



## వృషభరాశి

**కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు**
**మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రద్ధ బాధ్యతలు ఒత్తిడి అధికంగా ఉంటాయి. శక్తికి మించిన పనులు. అయినప్పటికీ పడుతున్న శ్రమకి తగిన విధంగా ఫలితం లాభదాయకంగా ఉండే అవకాశం ఉంది. వృత్తిపరంగా కొత్త ప్రదేశాలలో నూతన అవకాశాల కొరకు దూర ప్రదేశాలలో ఉండే మిత్రుల సహకారంతో ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రియమైన వ్యక్తుల విషయంలో, సంతానం అభివృద్ధి, పెట్టుబడుల సంబంధించిన విషయాలలో అనుకూలమైన కొత్త ఆలోచనలు చేస్తారు. వ్యక్తులతో విభేదాలు రాకుండా ఉద్వేగాలను సమన్వయ పరచుకుంటూ ముందుకు వెళ్లాలి. వారాంతములో స్నేహితులతో కలిసి దగ్గర ప్రయాణానికి, వారి ఆరోగ్యము అభివృద్ధి అవసరముల నిమిత్తము కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. కమ్యూనికేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## మిధునరాశి

**మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు**
**పునర్వసు 1,2,3 పాదములు**

ప్రారంభంలో ఆధ్యాత్మిక ఆలోచనలు, ఉపాసన బలాన్ని పెంచుకుంటారు. క్షేత్ర సందర్శన చేస్తారు. తండ్రి యొక్క ఆరోగ్యం మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు. వారి కొరకు ఖర్చులు చేస్తారు. సంతృప్తి తక్కువగా ఉంటుంది. ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు చేసే వారికి దూర ప్రదేశాల్లో విద్యా అవకాశాలు. వృత్తి వ్యాపారాలు చేసే ప్రదేశాల్లో ఆటంకాలు ఆలస్యాలు పని ఒత్తిడి అధికంగా ఉండటం వల్ల కొంత చికాకులు కలుగుతాయి. వారము చివరిలో పూర్వపు అప్పులు తీరుస్తారు. శత్రువుల మీద విజయాన్ని సాధిస్తారు, విద్యార్థులకు పోటీలలో గట్టి శ్రమతో ఫలితాలు సాధిస్తారు. భూమి కొనుగోలు పెట్టుబడుల మీద, లేదా సంబంధించిన ఆదాయం రాకడ మీద దృష్టి నిలుపుతారు. గృహ వాతావరణం కొంత అశాంతి అసంతృప్తి ఎమోషన్స్ తో కూడి ఉంటుంది. బంధువుల రాక, ఒత్తిడి, నిద్రలేమి అధికంగా ఉంటాయి.



## కర్కాటక రాశి

**పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు**
**ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది తెలియని ఆందోళన అధికంగా ఉంటుంది మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి యోగ మెడిటేషన్ వంటివి చాలావరకు ఉపయోగకరంగా ఉంటాయి, ముఖ్యంగా నిద్రలేమి, అనుకోని చికాకులు, ఆర్థిక విషయాలు స్థిరాస్తుల సంబంధ విషయాలలో నిర్ణయ సామర్థ్యం, మానసిక విశ్రాంతి లేని తనం వల్ల కూడా కొంత ఆలోచనలు పదేపదే రావడం వల్ల కూడా ఇబ్బందులు అధికంగా ఉంటాయి. ఆధ్యాత్మిక చింతనని పెంపొందించుకోవడానికి చేసే కార్యక్రమాల్లో కూడా ఆలస్యాలు. ప్రయాణాలు, ఉన్నత విద్యాసంబంధ అంశాలు, ఆర్థిక భూసంబంధ అంశాలు, పూర్వపు పెట్టుబడుల మీద వచ్చే ఆదాయపు ఆలోచనలలో అంతరాయాలు, కుటుంబంలోని వ్యక్తులతో మాట పట్టింపులు ఘర్షణ కోపానికి దూరంగా ఉండాలి, తీసుకునే ఆహార విషయంలో ధిక శ్రద



## సింహరాశి

**మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు**
**ఉత్తర 1వ పాదము**

వారం ప్రారంభంలో నూతన స్నేహ సంబంధాలు పెంపొందించు కోవడానికి ఎక్కువ కృషి చేస్తారు. జీవిత భాగస్వామి యొక్క ఆరోగ్య మీద శ్రద్ధ వారి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉంటాయి. విదేశాల్లో ఉండే స్వదేశీ వ్యక్తులతో చర్చలు అనంతరం కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అనవసరమైన ఖర్చులను నియంత్రించుకోవాలి. వ్యాపార వ్యవహారాలలో భాగస్వామితోనూ, వారసత్వపు అంశాలు కుటుంబ సభ్యులతోనూ ఘర్షణాత్మక వైఖరికి దూరంగా ఉండడం మంచిది. రహస్య శత్రువులని అధిగమించడానికి, వృత్తిలో నైపుణ్యాలు పెంచుకోవడానికి, న్యాయపరమైన అంశాల మీద శ్రద్ధతో కొంతవరకు ఖర్చులు చేస్తారు. కుటుంబ వ్యక్తులతో మాట పట్టింపులకు, ఆర్థిక విషయాలలో ప్రమాణాలకు, అది నిలబెట్టుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలలో ఆలస్య లకు దూరంగా ఉండడం వల్ల మానసిక ప్రశాంతతను పెంపొందించుకున్న వారవుతారు.



## కన్యారాశి

**ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు**
**చిత్త 1,2 పాదములు**

వారం ప్రారంభంలో కన్యా రాశి వారికి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి శత్రువుల, రుణాలు మీద విజయాన్ని సాధిస్తారు. శక్తి పెరుగుతుంది నూతన ఆలోచనలు చేస్తారు వ్యక్తిగత అభివృద్ధి కొరకు కృషి చేస్తారు న్యాయపరమైన విషయాల్లో అనుకూలంగా ఉంటుంది. నిత్య జీవితంలో మార్పు కొరకు కృషి చేస్తారు. ముఖ్యంగా యోగ మెడిటేషన్ వాకింగ్ మొదలైన వాటి మీద శ్రద్ధ చూపిస్తారు. జాయింట్ వ్యవహారాల మీద దృష్టిని సారిస్తారు. వృత్తిపరంగా అభివృద్ధి కొరకు నూతన ఆలోచనలు చేస్తారు. క్రీడారంగంలో ఉన్నవారికి ఉన్నతమైన సమయంగా చెప్పొచ్చు. పోటీల మీద ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు శ్రమతో మంచి విజయాన్ని సాధిస్తారు. వారము మధ్యలో ఆరోగ్య విషయం మీద శ్రద్ధ తీసుకోవాలి. అనుకోని ధనం అందినా కూడా దానిని ప్రణాళికా పరంగా ఖర్చు చేయకపోయినట్లయితే అనవసర ఖర్చులు అధికమవుతాయి.



## తులారాశి

**చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు**
**విశాఖ 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో మానసిక అశాంతి ఆందోళన అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన విషయాలలో వృత్తి వ్యాపార అభివృద్ధి కొరకు మీరు తీసుకునే నిర్ణయాలలో సంతాన సంబంధ అంశాలలో, పెట్టుబడుల కొరకు చేసే ప్రయత్నాలలో శాంతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు విద్యాపరమైన విషయాలలో డిస్ట్రాక్షన్స్ లోను కాకుండా జాగ్రత్తగా వ్యవహరించి విజయాలు సాధించాలి. అనవసరమైన డిప్రెసివ్ థింకింగ్ నుంచి బయటికి రావాలి. అనవసర ఆలోచనలు అపోహలు చికాకు కలిగిస్తాయి. పెద్దలు గురువులు మొదలైన వారి డైరెక్షన్లో క్రమశిక్షణతో ముందుకు వెళ్లి అనుకున్న పనులు సాధించాలి. బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. ఇతరులకు రుణములు ఇచ్చే విషయంలో, భాగస్వామి ఆరోగ్య, వ్యాపార అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## వృశ్చిక రాశి

**విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు**
**జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో గృహ వా తవరణం కొంత అసౌకర్యంగా , స్థిమితం తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. వృత్తి విషయాలలో సమయాలలో మార్పులు ఆరోగ్యపరమైన అంశాలలో చికాకుని రెట్టింపు చేస్తాయి. అధికారులతో అభిప్రాయ బేదములకు దూరంగా ఉండాలి. చరస్థిరాస్తులు, పెట్టుబడుల విషయంలో, నిర్ణయ సామర్థ్యం తగ్గుతుంది. తల్లి ఆరోగ్యం, డ్రైవింగ్, గృహ వాహన సంబంధ రిపేరులు, విద్యార్థులకు విద్యాసంబంధ అంశాల మీద ఆసక్తులు, నూతన విద్యా విషయం సేకరణ, కొత్త ప్రదేశాలలో ఆహార స్వీకరణ మొదలైన విషయాలు అస్థిరత పెంచుతాయి. వారాంతములో జ్ఞాపకశక్తి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, జీవిత భాగస్వామికి సంబంధించిన ఆర్థిక విషయాలలో అభివృద్ధితో, గృహసౌఖ్యాన్ని పెంపొందించుకునే విధంగా చింతామణి గృహం



## ధనస్సు రాశి

**మూలా 1,2,3,4 పాదములు -**
**పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము**

వారం ప్రారంభంలో ధైర్య సాహసాలు పెరుగుతాయి, ప్రయాణాల కొరకు ఆలోచనలు చేస్తారు, అయినప్పటికీ కూడా కమ్యూనికేషన్ విషయంలో, నిర్ణయాలు తీసుకుని అభిప్రాయంలో, తోబుట్టువులతో మిత్రులతో వాలు జరిపేటప్పుడు, అభిప్రాయాలు స్థిరపరచుకొనేటప్పుడు, దగ్గర ప్రయాణాల్లో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొనుట అతి ముఖ్యం. మీడియేటర్ షిప్ కి దూరంగా ఉండాలి. రైటింగ్ స్కిల్స్ ని పెంచుకోవాలి. స్థిరాస్తుల విషయాల్లో కుటుంబ సభ్యులతో వ్యత్యాసం రాకుండా వారి అభిప్రాయాలకు కూడా తగిన విధంగా గౌరవాన్ని ఇచ్చి గౌరవాన్ని పెంపొందించుకోవాలి. వృత్తి చేసే ప్రదేశాలలో మీరు పడే కష్టానికి తగిన గుర్తింపు గౌరవంతో పెద్దల యొక్క ఆశీస్సులు సహకారాన్ని పొందగలుగుతారు. సంతానం యొక్క అభివృద్ధి, ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటారు.



## మకరరాశి

**ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు**
**ధనిష్ఠ 1,2 పాదములు**

వారం ప్రారంభంలో మాటల వల్ల, పూర్వపు ప్రమాణాల వల్ల ఆర్థిక, కుటుంబ వ్యవహారాలలో అభిప్రాయ భేదములు వచ్చే అవకాశములున్న రీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పౌరుషంగా మీరు మాట్లాడే మాటల వల్ల తోబుట్టువులతోనూ, క్రింద పనిచేసే సిబ్బందితోనూ, ఆత్మీయులతోనూ ఇబ్బందులు కనబడుతున్నాయి. ఆచితూచి వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా మీ భాగస్వామి కుటుంబ సభ్యులతో చర్చలలో పాల్గొనేటప్పుడు, ముఖ్యుల నుంచి దూర ప్రదేశాల నుంచి వర్తమానాలు అందడం వలన గాని కొంత ఘర్షణాత్మకమైన మానసిక పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ దానిని నియంత్రించుకో కలిగిన శక్తి మీరు అభివృద్ధి చేసుకోగలరు. అనవసర వ్యక్తుల జోక్యం భాగస్వామ్య వ్యవహారాలలో చికాకును రెట్టింపు చేస్తుంది. స్థిరాస్తుల విషయంలో వాహన సదుపాయాలలో, వ్యక్తుల సహకారం అనుకూలంగా ఉంటుంది.



## కుంభ రాశి

**ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు**
**పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

ప్రారంభంలో ముఖ్యంగా ఈ రాశివారు ఆరోగ్య మానసిక విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, అనవసర చికాకులకి దూరంగా ఉండాలి. వ్యక్తిగత ఇమేజ్ ని కాపాడుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి, ఇబ్బంది పెట్టే శత్రువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నైపుణ్యాలు పెంచుకుంటూ న్యాయపరమైన విషయాల మీద దృష్టి సారిస్తూ ముందుకు వెళ్లాలి. ప్రశాంతత చాలా తక్కువగా ఉంటుంది. సాంఘిక సంబంధాల విషయంలో ఉన్నత స్థాయి వ్యక్తులతోనూ, ఆధ్యాత్మిక స్త్రీలతోనూ వ్యవహరించేటప్పుడు, సంబంధంలేని కొత్త వ్యక్తుల జోక్యంతోను మనసు స్థిమితం తగ్గుతుంది. ప్రియమైన వ్యక్తులతో వివాదాలకు దూరంగా ఉండాలి. జీవిత భాగస్వామితో వ్యాపార భాగస్వాములతోనూ అపార్థములకు దూరం మంచిది. వారం మధ్యలో అన్నదమ్ములతో, కొలీగ్స్ తో వృత్తి చేసే ప్రదేశాలలో ఉన్నత స్థాయి వ్యక్తులతో అపార్థాలు,



## మీన రాశి

**పూర్వాభాద్ర 4వ పాదము -**
**ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు**

ప్రారంభంలో అనవసర ఖర్చులు, ప్రయాణాలు, అధికంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తక్కువగా ఉండడంతో పాటు, ఏదో తెలియని ఒంటరితనం ఆలోచనలు అధికం. దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో నిర్లక్ష్యము తగదు. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలలో శ్రద్ధ తక్కువగా ఉంటుంది. జ్ఞాపక శక్తిని పెంపొందించుకొనుటకు హయగ్రీవాయ నమః శ్లోకము జపించటం మేలు.భాగస్వామి ఆరోగ్యం కొరకు ఖర్చుల. వ్యాపార రంగంలో ఉండే వారితో ఆర్థిక సంబంధమైన అంశాలలో మాట పట్టింపులకు జగడములకు దూరము మేలు. తండ్రి యొక్క ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య సంబంధిత దూర ప్రయాణాలు తాత్కాలికంగా వాయిదా పడే అవకాశం ఉంది. పౌరుషంగా మాట్లాడటం వల్ల కుటుంబ సభ్యులతో దూరం పెరుగుతుంది.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com




నయన తార